అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

aksharakalam@gmail.com
తెలుగు దినపత్రిక

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 164 | 08-09-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## 'సర్' ప్రక్రియలో తెలంగాణలో కోటి

# ఓట్లను తీసేసే కుట్ర: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,

'సర్' పేరుతో వ్యతిరేక ఓట్లను తీసేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కోటి ఓట్లను తీసేసే కుట్ర జరుగుతోందని ధ్వజమెత్తారు. గ్రామాల్లో ఉన్నవారి ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు. రవీంద్రభారతిలో కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభను ఈరోజు (సోమవారం) నిర్వహించారు. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి సీఎం పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తన నియోజకవర్గంలోనే 80వేల ఓట్లు తీసేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

బీజేపీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారు.. బిహార్, బెంగాల్ విధానాన్ని ఉపయోగిస్తామని.. బీజేపీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారని సీఎం దుయ్యబట్టారు. 'సర్'కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఒక్కమాట కూడా ఎందుకు మాట్లాడ్లేదని ప్రశ్నించారు. ఈ ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని చెప్పారు. ఓట్ల తొలగింపుపై అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశానికి మోదీ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని విమర్శించారు. మోదీ ఓటమే కమ్యూనిస్టుల గెలుపు అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.





## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును డిస్మిస్ చేయాలి: సీఎం రేవంత్

స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2026 సెప్టెంబర్ 7న అసెంబ్లీలో మాట్లాడిన సీఎం రేవంత్.. తల్లిని అవమానిస్తే ఎవరైనా ఊరుకుంటారా..? అని అన్నారు. సభాపతిని అవమానిస్తే అది సభ్యులందిరినీ అవమానించినట్లేనని అన్నారు. సభాపతిపై జుగుప్సాకరంగా మాట్లాడిన ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని శాసన మండలి ఛైర్మన్ కు విజ్ఞప్తి చేశారు.



## ఉద్యోగాల పేరుతో మోసం.. యూట్యూబర్ నందన అరెస్ట్

యూట్యూబర్ నందనను శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నందనపై లుక్‌అవుట్ నోటీసులు జారీ కావడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో తనను గుర్తించారు. ఎయిర్‌పోర్టులో ఆమెను అదుపులోకి తీసుకున్న అనంతరం ఇబ్రహీంపట్నం పోలీసులకు.. ఆర్‌జీఐఏ పోలీసులు అప్పగించారు. లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ భారీగా డబ్బులు వసూలు చేసినట్లు నందన దంపతులపై ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

2



## స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలు సరికాదు.. బీజేపీ ఎమ్మెల్యేలంతా ఖండిస్తున్నాం: ఏలేటి

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పందించారు. ఈరోజు (సోమవారం) శాసనసభలో మాట్లాడుతూ.. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు అలా మాట్లాడటం సరికాదన్నారు. మధు మాట్లాడిన భాషను బీజేపీ ఎమ్మెల్యేలమంతా ఖండిస్తున్నామని చెప్పారు. అపోజిషన్ లీడర్ కేసీఆర్ కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## అక్క చీర లాగితే తమ్ముడు ఊరుకుంటాడా: హరీశ్ రావు



తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగారంటూ బీఆర్ఎస్ ఆరోపణలు గుప్పిస్తోంది. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఇది బ్లాక్ డే అని అన్నారు. చీర లాగి సునీతా లక్ష్మారెడ్డిని అవమానించారని మండిపడ్డారు.



## రాంచందర్ రావు అరెస్ట్.. తోపులాట.. ఉద్రిక్తత

తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీజేపీ శ్రేణులను పోలీసులు ఎప్పటికప్పుడు అరెస్ట్ చేస్తున్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. ఎమ్మెల్సీపై చర్యలకు సిద్ధమవుతున్న మండలి ఛైర్మన్

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్పీకర్‌పై మధు అనుచిత వ్యాఖ్యల వీడియోను సీఎంవో విడుదల చేసింది. తాతా మధుపై చర్యలకు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఖమ్మం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా తాతా మధు కొనసాగుతున్న విషయం తెలిసిందే.



## నేను స్పీకర్‌ని ఏమీ అనలేదు: తాతా మధు

ఇంటర్నెట్ డెస్క్,

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు (తాతా మధుసూదన్) పోలీసులతో, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలపై తాతా మధు క్లారిటీ ఇచ్చారు. తాను స్పీకర్‌ను ఏం అనలేదని.. కావాలని తనపై దుష్ప్రచారం చేశారని స్పష్టం చేశారు. తాను స్పీకర్ ఛైర్‌ను ఎంతో గౌరవిస్తానని తాతా మధు వ్యాఖ్యానించారు.





## కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారు: మంత్రి ఉత్తమ్

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారని సెటైర్లు గుప్పించారు. కూలిపోయిన కాళేశ్వరం దగ్గరకు సిగ్గు లేకుండా ఎలా పోతారు.? అని ప్రశ్నించారు. ఈరోజు (సోమవారం) అసెంబ్లీ మీడియా హాల్లో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు. నీళ్ల సమస్యకు రెండే కారణాలు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్, ఎల్‌నినో రెండు కారణాలతోనే నీళ్ల సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం

### కేసీఆర్ క్షమాపణ చెప్పాలి.. మధును డిస్మిస్ చేయాలి

### స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించాల్సిన అవసరం బీజేపీకి లేదా

### ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయం

### ఇది 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం

### దూషించాలని కేసీఆరే పురిగొల్పి పంపించారు

### సభ్య సమాజానికే జరిగిన అవమానం ఇది

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. చీకటి మిత్రులను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో చర్చలు జరిగిన తర్వాతే నిర్ణయాలు జరుగుతాయని.. నిర్ణయాలు జరిగిన తర్వాత చర్చలు జరగవని స్పష్టం చేశారు. అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. బీజేపీ లేవనెత్తిన అంశాలపైనా చర్చ జరుగుతుందన్నారు. స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించాల్సిన అవసరం బీజేపీకి లేదా అని ప్రశ్నించారు. సభ్యుల హక్కులను కాపాడే స్పీకర్‌ను అవమానించారని మండిపడ్డారు. అత్యంత అవమానకరంగా స్పీకర్‌నుద్దేశించి మాట్లాడితే.. ఇంతకంటే చర్చకు ప్రాధాన్యమున్న అంశం ఇంకేముంటుందని సీఎం అడిగారు. ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయంగా చెప్పుకొచ్చారు. సభాపతి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ వేసిన అపవాదు, దుర్మార్గాలను బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్నించారు. సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇవాళ తెలంగాణకు చీకటిరోజని అన్నారు. ఇది 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని తెలిపారు. దూషించాలని కేసీఆరే పురిగొల్పి పంపించారని ఆరోపించారు. సభ్య సమాజం సహించలేని భాష మాట్లాడారంటూ సీఎం వ్యాఖ్యానించారు. సభాపతిని దూషించడం అందరికీ అవమానకరమన్నారు. స్పీకర్‌పై అభ్యంతరకరంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును సమర్థించాలని బీజేపీ చూస్తోందా అని ప్రశ్నించారు. అందరం ముక్తకంఠంతో ఖండించాల్సిన సమయమిది అని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని సూచించారు.దళిత వ్యక్తిని ప్రతిపక్ష నేతగా చూడలేకపోతున్నారని సీఎం అన్నారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక ఆలోచనను సరిదిద్దకపోతే భవిష్యత్ తరాలు ఈ సభను క్షమించవన్నారు. ఈ రకమైన అవమానం ఎప్పుడూ, ఎక్కడా జరగలేదని వ్యాఖ్యానించారు. ఈ అంశానికి సంబంధించి



రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.కాదు.. సభ్య సమాజానికే జరిగిన అవమానం ఇది అని ముఖ్యమంత్రి అన్నారు. ఇవాళ తెలంగాణ ఆత్మగౌరవానికే గాయమైందని.. స్పీకర్‌పై అత్యంత అసభ్యకరంగా మాట్లాడారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక దళిత వ్యక్తిని సీఎం చేస్తానని, దళితులకు 3 ఎకరాలు ఇస్తామని చెప్పి కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. దళిత ఉప ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసిన ఘనత కేసీఆర్‌ది అంటూ కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. స్పీకర్ చైర్‌ను అభ్యంతరకర భాష మాట్లాడిన ఎమ్మెల్సీ తాతా మధును బీఆర్ఎస్ డిస్మిస్ చేయాలన్నారు. తాతా మధుతో రాజీనామా చేయించాలని.. లేకపోతే బర్తరఫ్ చేయాలన్నారు. తాము ఏం మాట్లాడినా వెనుక కేసీఆర్ ఉన్నారని బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు.. అసెంబ్లీ స్పీకర్ భావోద్వేగం

హైదరాబాద్,

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలపై స్పీకర్ మనస్తాపం వ్యక్తం చేశారు. స్పీకర్‌ను కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సంఘీభావం తెలిపారు.అయితే, స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోను సీఎంవో విడుదల చేసింది. ఈ క్రమంలోనే తాతా మధుపై చర్యలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు తెలు



స్తోంది. సభ నుంచి తాతా మధును బహిష్కరించే యోచనలో చైర్మన్ ఉన్నారు.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించేలా బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్ గౌరవాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. బీజేపీకి కూడా బాధ్యత ఉందని చెప్పారు. బీజేపీ నేతలు సభకు సహకరించాలని కోరారు. స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతామధు అవమానించడంపై బీజేపీ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యులు సభలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ రూల్స్ పాటించలేదని.. ఇప్పుడు ప్రతిపక్షంలోనూ రూల్స్ పాటించట్లేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆగ్రహించారు.

## ఉద్యోగాల పేరుతో మోసం.. యూట్యూబర్ నందన అరెస్ట్

హైదరాబాద్,

యూట్యూబర్ నందనను శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నందనపై లుక్‌అవుట్ నోటీసులు జారీ కావడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో తనను గుర్తించారు. ఎయిర్‌పోర్టులో ఆమెను అదుపులోకి తీసుకున్న అనంతరం ఇబ్రహీంపట్నం పోలీసులకు.. ఆర్‌జీఐఏ పోలీసులు అప్పగించారు. లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ భారీగా డబ్బులు వసూలు చేసినట్లు నందన దంపతులపై ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే యూట్యూబర్ నందనను శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల పేరుతో పలువురి నుంచి డబ్బులు వసూలు చేసిన వ్యవహారంలో పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. నందనపై ఉన్న కేసులు, లుక్‌అవుట్ నోటీసుల ఆధారంగా తదుపరి చర్యలకు పోలీసులు సిద్ధమయ్యారు.

## స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలు సరికాదు.. బీజేపీ ఎమ్మెల్యేలంతా ఖండిస్తున్నాం: ఏలేటి

హైదరాబాద్,

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పందించారు. ఈరోజు(సోమవారం) శాసనసభలో మాట్లాడుతూ.. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు అలా మాట్లాడటం సరికాదన్నారు. మధు మాట్లాడిన భాషను బీజేపీ ఎమ్మెల్యేలమంతా ఖండిస్తున్నామని చెప్పారు. అపోజిషన్ లీడర్ కేసీఆర్ కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాత మధు కావాలని అలా మాట్లాడారా? లేక ఎవరైనా మాట్లాడించారా? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారానికి సంబంధించి తాతా మధును బర్తరఫ్ చేయాలన్నారు. 22ఏ పై స్వయంగా మంత్రి క్షమాపణలు చెప్పారని... 22 ఏ నెపాన్ని అధికారులపై మోపుతామంటే ఊరుకోమని ఏలేటి అన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇస్తే ఆందోళన విరమిస్తామని వెల్లడించారు. దీనిపై సమాధానం చెప్పకుండా ఏదేదో మాట్లాడుతున్నారని.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ధరణిపై ఫోరెన్సిక్ ఆడిట్ జరిగిందా అని ప్రశ్నించారు. ఒకవేళ జరిగితే పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తూ.. ఆ నివేదికలను బయటపెట్టాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## అక్క చీర లాగితే తమ్ముడు ఊరుకుంటాడా: హరీశ్ రావు

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగారంటూ బీఆర్ఎస్ ఆరోపణలు గుప్పిస్తోంది. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఇది బ్లాక్ డే అని అన్నారు. చీర లాగి సునీతా లక్ష్మారెడ్డిని అవమానించారని మండిపడ్డారు. 'మా చెల్లెమ్మ చీర లాగితే ఆవేశం రాదా.. అక్క చీర లాగితే తమ్ముడు చూస్తూ ఊరుకుంటాడా' అని ప్రశ్నించారు. అంతే కాకుండా, పోలీసులు సబితా ఇంద్రారెడ్డి గొంతు నులిమారని... జగదీష్‌రెడ్డిని కిందపడేసి తొక్కారని చెప్పారు. తమ టీషర్టులపై అభ్యంతరకర నినాదాలు లేవని వెల్లడించారు. నిరసన టీషర్టులతో రాహుల్, ప్రియాంక పార్లమెంట్‌కు వెళ్లలేదా అని ప్రశ్నించారు. వారికో న్యాయం.. మాకో న్యాయమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షం లేకుండానే చర్చ జరపాలని చూస్తున్నారంటూ హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. ఎమ్మెల్సీపై చర్యలకు సిద్ధమవుతున్న మండలి చైర్మన్

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్పీకర్‌పై మధు అనుచిత వ్యాఖ్యల వీడియోను సీఎంవో విడుదల చేసింది. తాతా మధుపై చర్యలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఖమ్మం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా తాతా మధు కొనసాగుతున్న విషయం తెలిసిందే. సభ నుంచి తాతా మధును బహిష్కరించే యోచనలో మండలి చైర్మన్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మధు వ్యవహారంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఈ వ్యాఖ్యలను స్పీకర్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తీవ్రంగా ఖండించారు.

తాతా మధుపై చర్యలు తీసుకోవాల్సిందే: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తాతా మధుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీరియస్ అయ్యారు. ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి సుప్రీం స్పీకర్.. స్పీకర్‌ను ఎవరు తిట్టినా తప్పేనని చెప్పారు. స్పీకర్ సభకు అధిపతి అని.. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని అన్నారు. ఏమీ అనకపోయినా తనను, సంపత్‌ను సస్పెండ్ చేశారని తెలిపారు. స్పీకర్‌పై అనుచితంగా మాట్లాడితే క్షమించకూడదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు.

తాత మధు సభ్యత్వం రద్దు చేయాలి: మంత్రి సీతక్క

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ధూషించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని పేర్కొన్నారు. తాత మధును ఆ పార్టీ నుంచి బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తక్షణం బహిష్కరించాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

తాత మధుపై చర్యలు తీసుకోవాలి: ఎంపీ మల్లు రవి

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుపై చర్యలు తీసుకోవాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. ఎస్సీ స్పీకర్‌పై మధు అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. ఈ విషయంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి లేఖ రాస్తానని అన్నారు. ఇవి దళితులపై జరుగుతున్న దాడులని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు స్పందించి పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీరియస్

ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీరియస్ అయ్యారు. ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నిరసనలో మధు అభ్యంతరకరంగా మాట్లాడటంపై ధ్వజమెత్తారు. మరోసారి ఎన్నికల్లో పోటీ చేయకుండా.. చర్యలు తీసుకోవాలని, సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

దళితులను తాతా మధు అవమానించారు:అద్దంకి దయాకర్

దళితులను తాతా మధు అవమానించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పదవి నుంచి తాతా మధును తొలగించాలని డిమాండ్ చేశారు. దళితులంటే బీఆర్ఎస్‌కు చిన్నచూపు అని విమర్శించారు. ఆయన మాట్లాడిన మాటలను కేసీఆర్, కేటీఆర్‌పై వాడితే ఎలా ఉంటుంది? అని ప్రశ్నించారు. సభకు వచ్చి కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు.

స్పీకర్‌కు తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిన్న ఎర్రవల్లి ఫాంహౌస్‌లో సమావేశం పెట్టి నేర్పించింది ఇదేనా? అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్రశ్నించారు. స్పీకర్‌ని దూషించినందుకు తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే కేసీఆర్ కావాలనే ఇలా మాట్లాడించారని అనుకోవాల్సి వస్తుందని ధ్వజమెత్తారు.

## రాంచందర్‌రావు అరెస్ట్.. తోపులాట.. ఉద్రిక్తత

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈరోజు(సోమవారం) ఉదయం నుంచి దశలవారీగా అసెంబ్లీ ముట్టడికి వస్తున్న బీజేపీ శ్రేణులను పోలీసులు ఎప్పటికప్పుడు అరెస్ట్ చేస్తున్నారు. వరుసగా అసెంబ్లీ ముట్టడికి కమలం పార్టీ నేతలు రావడంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. మరోసారి అసెంబ్లీ ముట్టడికి బీజేపీ యత్నించడంతో.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సహా పలువురు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.రాంచందర్‌రావు అరెస్ట్ సందర్భంలో తోపులాట చోటు చేసుకుంది. దీంతో గన్‌పార్క్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ తెలంగాణ చీఫ్‌ను పోలీసులు తీసుకెళ్లకుండా రోడ్డుపై పడుకుని మరీ బీజేవైఎం నేతలు నిరసనకు దిగారు. రాంచందర్ రావును తీసుకెళ్తున్న పోలీస్ వాహనంపైకి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే ఎక్కడంతో.. వెంటనే పోలీసులు అతడిని లాగి పడేశారు. ఆ వెంటనే పలువురు కార్యకర్తలు కారుకు అడ్డంగా పడుకున్నారు. పోలీసులు వారిని చెదరగొట్టి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అక్కడి నుంచి తీసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో అసెంబ్లీ వద్ద బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో ఇద్దరు కార్యకర్తలకు చేతులు విరగగా, పలువురు కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. వరుసగా బీజేపీ నేతల ముట్టడితో అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో హైటెన్షన్ నెలకొంది.

## కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారని సెటైర్లు గుప్పించారు. కూలిపోయిన కాళేశ్వరం దగ్గరకు సిగ్గు లేకుండా ఎలా పోతారు.? అని ప్రశ్నించారు. ఈరోజు (సోమవారం) అసెంబ్లీ మీడియా హాల్లో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు. నీళ్ల సమస్యకు రెండే కారణాలు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్, ఎల్‌నినో రెండు కారణాలతోనే నీళ్ల సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు.

### కేసీఆర్ ఇంట్లో పడుకుంటే బెటర్..

నీళ్ల విషయంలో కేసీఆర్‌కి నాలెడ్జ్ లేదని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. కేసీఆర్ ఇంట్లో పడుకుంటే బెటర్ అని హితవు పలికారు. అసభ్య వ్యాఖ్యల విషయంలో కేసీఆర్‌దే తప్పు అని చెప్పారు. కేసీఆర్ అనుచితంగా మాట్లాడినప్పుడు హీరోలాగా ఫీల్ అయ్యారని వ్యగ్యంగా మాట్లాడారు. కేసీఆర్ మాట్లాడిన భాషను ఆయనపై ఉపయోగిస్తే నానా యాగీ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్ తప్పులు చేశారని విమర్శించారు. ఇరిగేషన్ శాఖను నాశనం చేసింది కేసీఆరే అని విమర్శించారు. లక్ష కోట్ల రూపాయలు పెట్టి కాళేశ్వరం కట్టారని అన్నారు. ఈ ప్రాజెక్టు సరిగా కడితే ఈ సమస్య ఉండకపోయేది కదా అని నిలదీశారు. బీజేపీకి సరెండర్ అయితే తామేం చేస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయడానికి అడ్డుకుంది ఎవరు? అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.




# కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై అసెంబ్లీ చర్చించాలి

**మెడికల్ కళాశాలలో నిబంధనలు పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి**

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు**



**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై అసెంబ్లీలో చర్చించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో అక్రమాలకు పాల్పడ్డ అధికారులను ఉద్యోగం నుంచి తొలగించాలని సంగారెడ్డి సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరాహార దీక్ష చెపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ కళాశాలలో అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణమన్నారు. నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలలో ఎలా తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. అందులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇన్ని అక్రమాలు జరుగుతున్న ప్రభుత్వం మాత్రం ఎందుకు స్పందించట్లేదని, ఇలా ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్నవారికే ఉద్యోగాలివ్వడం చాలా దారుణమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కాంట్రాక్ట్ కార్మికులందరిని పేర్మనెంట్ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్ట్ కార్మికులను నిట్ట నీలువున ముంచిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాల పేరుమీద నోటిఫికేషన్ వేయకుండా ఎలా రిక్రూట్మెంట్ చేస్తారన్నారు. అధికారులు ఎవరికి చెప్పకుండా కాంట్రాక్టర్లకు వత్తాస్తు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కార్మికులకు మేలు చేయాల్సిన అధికారులే ఇలా చేయడం ఏంటన్నారు. నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు తీసుకున్న వారిని తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులందర్నీ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి నాయకులు, కార్మికులు యాదగిరి, శోభ సదానందం, నాగరాజు, రమాదేవి, మరియమ్మ, సునీత, భాగ్య లక్ష్మి, లక్ష్మణ్, శ్రీనివాస్, నాగార్జున, భాగ్యలక్ష్మి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ఆర్టీసీ డిపో అధికారులకు వినతిపత్రం అందచేసిన తోపాజి



**అక్షర కలం, అందోలు ప్రతినిధి :**

సంగారెడ్డి ఆర్టీసీ డిపో అభివృద్ధితో పాటు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో డిపో మేనేజర్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ లను కలిసి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్బంగా అనంతకిషన్ మాట్లాడుతూ సంగారెడ్డి డిపోను కార్మికుల పేరుతో బద్నామ్ చేసే విధంగా అధికారులు ప్రవర్తిస్తే ఊరుకోమని అన్నారు. సంగారెడ్డి డిపో లాభాల బాటపడే విధంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి డిపో అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. వెంటనే కార్మికుల, మహిళా కార్మికుల సమస్యలు అన్ని పరిష్కరించి పాత రూట్లలోనే అన్ని బస్సు సర్వీసులు పునరుద్దరించాలని పేర్కొన్నారు. ఆయన వెంట టీజేఎంయూ యూనియన్ ప్రెసిడెంట్ మహేందర్, కార్యదర్శి విక్రమ్, రీజనల్ మహిళా కార్యదర్శి స్వరూప, డిపో మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, సభ్యులు సరిత, అమరమ్మ, సాయన్న, రాములు ప్రభాకర్, అనీల్, రవి, సురేష్ తదితరులు ఉన్నారు.

# చల్లా చిన్న పిచ్చయ్య కు నివాళు లర్పించిన - కాంగ్రెస్ నాయకులు "కురసం సత్యనారాయణ"

**అక్షర కలం/ సింగరేణి:**



సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామా వడ్డెర గుంపు కు చెందిన చల్లా చిన్న పిచ్చయ్య ఇటీవల మరణించారు సోమవారం దశ దిన కార్యక్రమానికి విచ్చేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబోడు మాజీ సర్పంచ్ కురుసం సత్యనారాయణ మాట్లాడుతూ చల్లా చిన్న పిచ్చయ్య కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధర్యాన్ని నింపారు, ఈ కార్యక్రమంలో మాణిక్యారం సర్పంచ్ భూక్య పద్మ, ఎర్రబోడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్లా నాగేశ్వరరావు, కృష్ణ,ప్రభాకర్, కడియాల రాజు, భద్రయ్య, అనంత రాములు, సీతారాములు, వెంకన్న,, ప్రసాదు, గ్రామపంచాయతీ సిబ్బంది రాము, భాస్కర్, కుటుంబ సభ్యులు కుమారుడు చల్లా రమేష్, బంధువులు ప్రజలుతదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

# అందోల్ ఎంపిడీఓకు 420 హామీల మీద వినతి పత్రం

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

భారత రాష్ట్ర సమితి అధిష్టానం పిలుపు మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల పైన సంగారెడ్డి జిల్లా అందోల్ ఎంపీడీఓకు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విఫల పాలనను నిరసిస్తూ ఎంపిడిఓకు ఈ వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఆరు గ్యారంటీల 420 హామిలు ఇచ్చి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన



రేవంత్ రెడ్డి సర్కారు వెయ్యి రోజులు గడిచిన ఇప్పటికీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు నేలవేయకుండా కాలాయన చేస్తూ ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి. జైపాల్ రెడ్డి, జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు పి. నారాయణ ముదిరాజ్, డి.బి.నాగభూషణం, మాజీ ఎంపీపీలు రామగౌడ్, జే.బాలయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు పట్లురి శివ శేఖర్, నాగ రత్నం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు లింగాగౌడ్, చాపల వెంకటేశం, సార శ్రీధర్, మాణిక్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, పల్లే వెంకట రమణ, ఇమ్రాన్ ఖాన్, కరుణాకర్, మొగులయ్య, నర్సింలు, అనిల్ రెడ్డి, పరిపూర్ణం, అల్లె సంతోష్ తోపాటు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**పెండింగ్‌లో ఉన్న నోటీసుల జారీని పూర్తిగా అందచేయాలి**

**నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులను రెండు రోజుల్లోగా పూర్తిగా అందజేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి, పారదర్శకమైన, సమగ్ర ఓటరు జాబితాను రూపొందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీ, అందజేత, హియరింగ్‌ల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. సంగారెడ్డి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ సంగీత, సంబంధిత ఈఆర్ఓలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో 4,60,387 నోటీసులు జనరేట్ చేయగా, 3,07,344 నోటీసులను సంబంధిత ఓటర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన నోటీసుల జారీ ప్రక్రియను వేగవంతం చేసి రెండు రోజుల్లోగా పూర్తి చేయనున్నట్లు సీఈఓ కు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏఈఆర్ఓలు ప్రతిరోజూ తమ పరిధిలోని సూపర్‌వైజర్లు, బీఎల్ఓలతో పెండింగ్‌లో ఉన్న పనులను సమీక్షిస్తూ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన పత్రాలను సమర్పించేలా బీఎల్ఓల ద్వారా వారికి తగిన అవగాహన, సహకారం అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల జారీని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయడంతో పాటు, హియరింగ్‌లను కూడా సకాలంలో నిర్వహించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగకుండా ఈఆర్ఓలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలోని ప్రక్రియను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంగీత, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎం సహాయనిధి అండ

**మేడ్చల్, సెప్టెంబర్ 7 (అక్షరకలం):**



ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరంలా మారిందని 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ అన్నారు. గుండ్లపోచంపల్లి 299 డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మాజీ సర్పంచ్ బండారి నరేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్‌తో కలిసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేలా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంపత్‌గౌడ్, కావలి భాస్కర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు ఉదయ్‌గౌడ్, అనిల్ ముదిరాజ్, సోను, షబ్బీర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రేషన్ డీలర్లకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి:

**తెలంగాణ రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు నాయి కోటి రాజు :**

**హైదరాబాద్ కరస్పాండెంట్, ( అక్షర కలం : సెప్టెంబర్ 7,):**



తెలంగాణ రేషన్ డీలర్లకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు నాయి కోటి రాజు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు రోజు తెలంగాణ రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాయి కోటి రాజు తన నాయక బృందంతో కలిసి ఎమ్మెల్సీ కోదండరాం గారికి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గారికి, అదేవిధంగా ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ గారిని కలిసి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చట్టసభల్లో తమ సమస్యలపై చర్చలు జరిపి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరింప చేయాలని వినతి పత్రాలు సమర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం మరియు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ స్పందిస్తూ రాష్ట్రంలోని రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాయి కోటి రాజు మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రతి రేషన్ డీలర్ కు 5000 గౌరవ వేతనం, మరియు ప్రతి క్వింటల్ బియ్యం అమ్మకం పై 300 లు కమిషన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించి ఇప్పటికీ మూడు సంవత్సరాలు అయినా తమ సమస్యలకు పరిష్కారం జరగలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్ల ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు.

**నాగర్ కర్నూల్ జిల్లా గజిట్**
**ఎక్స్‌ట్రార్డినరీ**
**పబ్లిష్‌డ్ అథారిటీ**

No.G2/1585/2025
Gaz.No.145/2026
Date: 28.09.2026

**భూ సేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము ఫారం. VII Declaration రూడీ ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట్ మండలంలోని **లక్ష్మాపూర్** గ్రామము వద్ద **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము లక్ష్మాపూర్** గ్రామా సరిహద్ధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ. **26.29** గుంటలు/ సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్** నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని **ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి** నాగర్కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ||లు **26.29** గు|| భూమి **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్** నిమిత్తం భూ సేకరణ ద్వారా సేకరించుటకు గాను రూడీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము: లక్ష్మాపూర్ మండలం: అచ్చంపేట్ జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర. స. | సర్వే నెం/ ఎస్. డి నెం. | పట్టా/ ఇనాం మొ|| | భూవర్గీ కరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణము [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 57 | పట్టా | మెట్ట | 2.09 | కత్రావత్ రామచంద్రుడు తండ్రి దశరథం (2.09) శ్రీమతి. జాళి కత్రావత్ శ్రీనివాసులు తండ్రి దశరథం వద్య నివేదిత భర్త వెంకటేశ్వర్లు ముదావత్ జాను తండ్రి చంద్రు కేతావత్ లాలూ తండ్రి గుండ్య కత్రావత్ ద్వారా భర్త సీత్య నాయక్ | 56 | 26/1 | 58 | 40/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 56 | పట్టా | మెట్ట | 1.24 | కేతావత్ లాలూ నాయక్ తండ్రి గుండ్య (1.24) వద్య నివేదిత భర్త వెంకటేశ్వర్లు రత్లావత్ హరీష్ తండ్రి భాన్య నాయక్ కేలావత్ క్రాంతి కుమార్ తండ్రి లాలూ | 59 | 42 | 41 | 57 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 42 | పట్టా | మెట్ట | 3.15 | కేతాపత్ లాలూ నాయక్ తండ్రి గుండ్య (3.15) రత్లావత్ హరీష్ తండ్రి భాన్య నాయక్ కేతావత్ క్రాంతి కుమార్ తండ్రి లాలూ శివకార్తిక్ తండ్రి అనుపమ కునూర్ గౌతమ్ సాయినాథ్ తండ్రి అనుపమ కుమార్ | 43 | 40/1 | 41 | 57 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 55 | పట్టా | మెట్ట | 0.08 | కేతావత్ లాలూ నాయక్ తండ్రి గుండ్య(0.08) మేగవత్ బాలకృష్ణ తండ్రి చోక్లా మేగావత్ హతిరాం తండ్రి చోక్లా కేతాపత్ లాలూ నాయక్ తండ్రి గుండ్య(0.08) మేగవత్ బాలకృష్ణ తండ్రి చోక్లా మేగావత్ హతిరాం తండ్రి చోక్లా ముడావత్ మూరోని భర్త మంత్రియ ముదావత్ హన్మంతు తండ్రి మంత్రియ ఉప్పునుంతల నాగమణి భర్త శ్రీనివాసచారి మేగవత్ గున్ని భర్త చోక్ల మేగపత్ బాల్‌రాం తండ్రి రెడ్య మేగవత్ సేవ్య తండ్రి ధన్ సింగ్ మేగపత్ పార్వతమ్మ భర్త దక్యా మేగవత్ దాక్య తండ్రి ధన్ సింగ్ మేగపత్ శంకర్ తండ్రి రాములు మేగావత్ రాములు తండ్రి దన్ సింగ్ మేగావత్ లక్ష్మణ్ తండ్రి బీచ్య రాత్లావత్ హరీష రథోడ్ తండ్రి భాన్య నాయక్ కేతాపత్ క్రాంతికుమార్ తండ్రి కేతావత్ లాలు | 54 | 43 | 46 | 56 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 43 | పట్టా | మెట్ట | 4.03 | రాత్లవత్ నర్సింగ్ తండ్రి నాను నాయక్ (1.05) రాత్లావత్ రాజ్య తండ్రి లచ్య (1.20) రాత్లావత్ హన్మంతు తండ్రి నాను (1.18) రాత్లావత్ దేవ్లా తండ్రి సీత్య కేతాపత్ లాలు తండ్రి కేతావత్ గుండ్య | 55 | 41 | 44 | 42 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 44 | పట్టా | మెట్ట | 2.20 | కేతావత్ లాలూ నాయక్ తండ్రి గుండ్య (0.30) ముదావత్ బాలు నాయక్ తండ్రి మంత్రియ నాయక్ (1.30) ముడాపత్ తరుణ్ తండ్రి స్వామి ముదావత్ నగేష్ తండ్రి శక్రు పద్య నివేదిత భర్త వెంకటేశ్వర్లు ముదావత్ మోతి భర్త శక్రు రాల్లాపత్ హరీష తండ్రి భాన్య నాయక్ ముదావత్ దేవి భర్త శక్రు ముదావత్ హన్మంతు తండ్రి మంత్రియ కానోజ్ ప్రతిమ భర్త కానోజ్ ప్రమోద్ ప్రసాద్ | 55 | 41 | 45 | 43 | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 7 | 45 | పట్టా | మెట్ట | 0.38 | కేతావత్ లాలూ నాయక్ తండ్రి మంత్రియ (0.38) మేగావత్ చందు తండ్రి సోంలా ఫతలవత్ రజిత భర్త రాంసింగ్ ముదావత్ తరుణ్ తండ్రి స్వామి | 46 | 41 | 39 | 44 | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 8 | 39 | పట్టా | మెట్ట | 2.16 | మెగాపత్ లచ్య నాయక్ తండ్రి రెడ్య (0.24) మెగాపత్ రాజ్య నాయక్ తండ్రి నంద్య (0.24) ముదావత్ నిఖిల్ నాయక్ తండ్రి సోంలా నాయక్ (0.24) మేగావత్ బాల్ రాం తండ్రి రెడ్యనాయక్ (0.24) మేగావత్ లక్ష్మీవతి భర్త రాజ్య మేగాపత్ బాలకృష్ణ తండ్రి రాజ్య మేగావత్ హంక్య తండ్రి రూప్ల మేగాపత్ శక్రు తండ్రి రూప్ల మేగావత్ చత్య తండ్రి రూప్ల మేగావత్ రూప్ సింగ్ తండ్రి చంద్రు మేగావత్ తులస్య తండ్రి యూప్ల మేఘావత్ కిష్ట్యా తండ్రి రూప్ల అంగోతు నిరంజన్ తండ్రి మత్రు | 46 | 40/17 | 38 | 45 | కొబ్బరి చెట్లు | 2 | బోర్ వెల్ పైప్ లైన్ | 1 3 |
| 9 | 38 | పట్టా | మెట్ట | 0.20 | మేగాపత్ కన్న తండ్రి పెద్ద బిచ్య (0.20) మేగావత్ రవిందర్ తండ్రి శక్రు మేగావత్ పార్వతి భర్త దశరథం మేగావత్ ద్వాళి భర్త కన్న మేగాపత్ దశరథం తండ్రి కన్న మేగావత్ హన్మంతు తండ్రి శక్రు మేగాపత్ బాలి భర్త శక్రు యం. తులసి భర్త యం.రాములు మేగాపత్ బోడి తండ్రి మాత్రు మేగావత్ ముత్రి భర్త సేవ్యల మేగావత్ బాలు తండ్రి తాచుర్య మేగావత ఆవుర్య తండ్రి పెద్ద బీక్య మేఘావత్ లాలు తండ్రి తవుర్య మేఘాపత్ శంకర్ తండ్రి మేఘావత్ తార్య మేఘానత్ మస్ తండ్రి మేఘావత్ తార్య | 36 | 41/23 | 37 | 39 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 40 | లావూని పట్టా | మెట్ట | 8.36 | మెగావత్ మంత్రు తండ్రి సేవ్య (0.06) ముడావత్ లక్ష్మణ్ తండ్రి నాను (1.00) మెగావత్ హతిరాం తండ్రి చోక్ల (0.20) మెగాపతి చిన్న శాంతి భర్త బాలు (0.25) కత్రావత్ అచ్చాలి భర్త తారసింగ్ (0.20) ముడావత్ ధాక్య తండ్రి దాస్య (0.28) పలావత్ దేవ్ సింగ్ తండ్రి చాంద్య (0.30) మెగావత్ మంత్ర్య తండ్రి సేవ్య (0.25) మెగాపత్ నెంజు తండ్రి మంత్రు (0.23) కొంగర బుచ్చమ్మ భర్త మల్లయ్య (0.16) పత్తికోట మంగమ్మ భర్త లింగమయ్య (0.14) కత్రావత్ సూర్య తండ్రి సంగడ (0.14) కత్రాపత్ శివ తండ్రి సంగడ (0.15) కత్రావత్ దశరథం తండ్రి సంగడ (0.16) కత్రాపత్ పస్య తండ్రి లోక్య (0.16) కత్రాపత్ శంకర్ తండ్రి జోక్య (0.18) ముతాపత్ పెద్ద శాంతి భర్త వెంకటయ్య (0.30) ముడావత్ బాల్య తండ్రి గోవిందు ముదావత్ శక్తి భర్త శక్రు మోర ఎల్లమ్మ భర్త శాయిలు మోర శేఖరయ్య తండ్రి శాయిలు మోర గోపాల్ తండ్రి శాయిలు. మోర చంద్రయ్య తండ్రి శాయిలు మోర చిట్టెమ్మ భర్త సత్తయ్య మోర ఎల్లమ్మ భర్త శాయిలు బొల్లంపల్లి అలివేల భర్త బాల్ కిషన్ బి. లక్ష్మయ్య తండ్రి కిష్టయ్య కేత్తవాత్ పిప్లి భర్త సామ్యనాయణ చెనమోని లక్ష్మమ్మ భర్త నారాయణ చనమోని అయోధ్య తండ్రి కాశయ్య చనమేని లక్ష్మయ్య తండ్రి కాశయ్య చనయోని రాములు తండ్రి కాశయ్య చనమోని చంద్రయ్య తండ్రి కాశయ్య చనమోని నర్సింహ్మా తండ్రి కాశయ్య చనమోని లక్ష్మయ్య తండ్రి కాశయ్య చనమోని రాములు తండ్రి కాశయ్య మన్నేమోని చిన్న పుల్లయ్య తండ్రి బాలయ్య దుళ్ళ బాల్ సాయిలు తండ్రి చిన్నయ్య | 38 | 40/1 | 40/21 | 40/1 | జామ టేకు దానిమ్మ | 3 2 2 | బోర్ పైప్ లైన్ | 4 4 |
| | | | మొత్తం | 26.29 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15(1) అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించి నటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/అక్షేపణలు లేనందున ఇట్టి రూడి ప్రకటన చేయడమైనది. భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు. పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును. సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరుసూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

Sd/-
**స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే),**
యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

Sd/-
**అదనపు కలెక్టరు**
నాగర్‌కర్నూల్

Sd/-
**జిల్లా కలెక్టర్,**
నాగర్‌కర్నూల్

DIPR RO:829/LA/PP-Publication/2026-27

అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# విద్యా రంగానికే జీవితం అంకితం

సర్వేపల్లి రాధాకృష్ణ (1888 సెప్టెంబరు 5 - 1975 ఏప్రిల్ 17) 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు. గతంలో 1952 నుండి 1962 వరకు భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశాడు. 1949 నుండి 1952 వరకు సోవియట్ యూనియన్‌లో భారతదేశానికి రెండవ రాయబారిగా ఉన్నాడు. 1939 నుండి 1948 వరకు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి నాల్గవ వైస్-ఛాన్సలర్‌గా, 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెండవ వైస్-ఛాన్సలర్‌గా కూడా ఉన్నాడు. రాధాకృష్ణన్ తులనాత్మక మతం, తత్వశాస్త్రం యొక్క 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన, విశిష్టమైన పండితులలో ఒకరిగా పరిగణించబడ్డాడు.[1][2] ఆయన కలకత్తా విశ్వవిద్యాలయంలో కింగ్ జార్జ్ వి చైర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్‌లో 1921 నుండి 1932 వరకు, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో స్పాల్డింగ్ చైర్ ఆఫ్ ఈస్టర్న్ రెలిజియన్ అండ్ ఎథిక్స్ కు 1936 నుండి 1952 వరకు తన సేవలనందించాడు.[3] భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశాడు.

డాక్టర్ రాధాకృష్ణన్ కేవలం ఒక రాష్ట్రపతి మాత్రమే కాదు. తన జీవితంలో ఎక్కువ భాగాన్ని విద్యా రంగానికే అంకితం చేసిన నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు, ప్రఖ్యాత తత్వవేత్త. ఆయన అనేక విద్యాసంస్థల్లో తత్వశాస్త్ర బోధకుడిగా పనిచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాలకు వైస్-ఛాన్సలర్‌గా విశిష్ట సేవలందించారు. ఆ తర్వాత స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా, అనంతరం రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్య గురించి ఆయన వ్యక్తపరిచిన ఆలోచనలు నేటికీ ఎంతో ప్రాసంగికమైనవి. గతంలో ఒక ఉపాధ్యాయ దినోత్సవ ప్రసంగంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ డాక్టర్ రాధాకృష్ణన్ సూక్తిని గుర్తుచేసుకుంటూ.. "విద్య యొక్క అంతిమ లక్ష్యం కేవలం సమాచారాన్ని సేకరించడం మాత్రమే కాదు... మనలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే మానసిక పరిపక్వతను, హేతుబద్ధమైన ఆలోచనా దృక్పథాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడమే." అని పేర్కొన్నారు. ఈ ఉన్నతమైన ఆలోచనే రాధాకృష్ణన్‌ను ఈ దినోత్సవానికి నిరంతర ప్రేరణగా నిలబెట్టింది. ఆయన దృష్టిలో విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలు, పరీక్షలు లేదా సాంకేతిక నైపుణ్యాలకే పరిమితం కాదుజ.. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా శక్తి, తార్కిక దృష్టి, బాధ్యతాయుత పౌర భావాలను పెంపొందించడమే నిజమైన విద్య. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, 1948లో కేంద్ర ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయ విద్యా కమిషన్ (యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్)ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ దేశంలోని విశ్వవిద్యాలయ విద్య తీరుతెన్నులను కూలంకషంగా పరిశీలించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కీలక మార్పులను సూచించింది. స్వతంత్ర భారతంలో ఉన్నత విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఈ నివేదిక ఒక బలమైన పునాదిగా నిలిచింది. విశ్వవిద్యాలయ విద్య నిర్మాణం, బోధనా ప్రమాణాలు, పరిశోధనలు మరియు విద్యా నిర్వహణ వంటి రంగాలపై ఈ కమిషన్ సిఫార్సులు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. తర్వాతి కాలంలో వచ్చిన కొఠారి కమిషన్ నివేదికతో పాటు, రాధాకృష్ణన్ కమిషన్ ఇచ్చిన 1948-49 నాటి నివేదిక దేశ విద్యా విధానాల రూపకల్పనకు మూలస్తంభంగా నిలిచిందని ప్రభుత్వ పత్రాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుత విద్యాసంస్థలకు ఇచ్చే "డీమ్డ్ విశ్వవిద్యాలయాల" హోదా అనే భావన కూడా రాధాకృష్ణన్ కమిషన్ సిఫార్సుల నుంచే ఉద్భవించింది. ఉపాధ్యాయ దినోత్సవం 2026 సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో జాతీయ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. పాఠశాల విద్యా రంగానికి విశేష సేవలందించిన 48 మంది ఉపాధ్యాయులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సెప్టెంబర్ 5న ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలను అందజేయనున్నారు. ఈ పురస్కార గ్రహీతలను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మూడు దశల పారదర్శక ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు. వీరు దేశంలోని 27 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు, ఆరు కేంద్ర ప్రభుత్వ సంస్థల పరిధికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పాఠశాల విద్య నాణ్యతను పెంచి, తమ బోధన ద్వారా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించేందుకు భారత ప్రభుత్వం 1958లో జాతీయ ఉపాధ్యాయ అవార్డులను ప్రారంభించింది. భారతదేశంలో జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవానికి, ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవానికి మధ్య తేడా ఉంది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఏటా అక్టోబర్ 5న నిర్వహిస్తారు. యునెస్కో ( వివరాల ప్రకారం, 1994 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఉపాధ్యాయుల స్థితిగతులకు సంబంధించి 1966లో ఐక్యరాజ్యసమితికి చెందిన ఐఎల్ఓ , యునెస్కో చేసిన చారిత్రక సిఫార్సులను ఆమోదించిన జ్ఞాపకార్థం దీనిని నిర్వహిస్తున్నారు. ఈ సిఫార్సుల ద్వారా ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలు, శిక్షణ, నియామకం మరియు పని పరిస్థితులకు సంబంధించిన అంతర్జాతీయ ప్రమాణాలు ఏర్పడ్డాయి. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అనేక పాఠశాలల్లో సీనియర్ విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయుల పాత్రను పోషించి జూనియర్ తరగతులకు బోధిస్తుండగా, ఉపాధ్యాయులు తమ రోజువారీ తరగతి గది బాధ్యతల నుండి కాసేపు విశ్రాంతి తీసుకుని ఈ సంబరాల్లో పాలుపంచుకుంటున్నారు. ఈ ప్రత్యేక తేదీ భారత దేశపు గొప్ప పండితుడు, తత్వవేత్త, రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో ముడిపడి ఉంది. ఆయన 1888 సెప్టెంబర్ 5న జన్మించారు. ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకునే సంప్రదాయం 1962లో ప్రారంభమైంది. రాధాకృష్ణన్ భారత రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఆయన విద్యార్థులు, అభిమానులు ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. అయితే, ఆయన తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవడానికి బదులుగా, బోధనా వృత్తిని మరియు ఉపాధ్యాయ సమాజాన్ని గౌరవించడానికి ఈ రోజును 'ఉపాధ్యాయ దినోత్సవం'గా పాటించాలని సూచించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబరు 5 న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరంలో ఉన్న తిరుత్తణిలో తమిళనాడుకు వలస వెళ్లిన తెలుగుదంపతులు సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు.[4][5] అతను తన ముగ్గురు తోబుట్టువులలో రెండవవాడు.[6] వారి కుటుంబం ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామానికి చెందినది. ఆయన బాల్య జీవితం తిరుత్తణి, తిరుపతిలో గడిచింది. అతని తండ్రి స్థానిక భూస్వామి సేవలో సబార్డినేట్ రెవెన్యూ అధికారి. అతని ప్రాథమిక విద్య తిరుత్తణిలోని కె.వి. హైస్కూల్‌లో సాగింది. 1896లో ఆయన తిరుపతిలోని హెర్మన్స్‌బర్గ్ ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ పాఠశాలకు తరువాత వాలాజాపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మారాడు.[7] బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడాయాన.

....

## సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ లో ల్యాబ్ టెక్నీషియన్ మృతి పై సమగ్ర దర్యాప్తు జరపాలి

తొలగించిన ల్యాబ్ టెక్నీషియన్ లని

వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తలారి ప్రవీణ్ కుమార్

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 07:



బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తలారి ప్రవీణ్ కుమార్ డిమాండ్ ఈరోజు బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో పలు సమస్యల పరిష్కారం కోరకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. సురక్ష ఏజెన్సీ కాంట్రాక్టర్ చల్ల శ్రీనివాసరెడ్డి సూపర్వైజర్ అయిన బండి రమేష్ శానిటేషన్ ఉద్యోగిని పైన జరిపినటువంటి లైంగిక దాడిని మరవకముందే మరొక ల్యాబ్ టెక్నీషియన్ పవన్ సూసైడ్ చేసుకోవడం. చాలా బాధాకరమైనటువంటి విషయం కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే ఉద్యోగులకు ఒక అభద్రత భావము నెలకొన్నది ఒకపక్క జీతాలు నెలల రావడం లేదు మరో పక్క ఉద్యోగ భద్రత లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు పది పదిహేను సంవత్సరాల నుండి పనిచేసిన కూడా ఉద్యోగ భద్రత లేకపోవడం ప్రభుత్వం వీరి యొక్క డిమాండ్లను పరిశీలన లోకితీసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం లేదు. కావున వెంటనే హాస్పిటల్లో పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క సమస్యలు పరిష్కారం చేయాలని అదేవిధంగా ప్రభుత్వ హాస్పిటల్ లో కాంట్రాక్టర్ చెల్ల శ్రీనివాసరెడ్డి పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి అతని కాంట్రాక్టు రద్దు చేయాలి. తొలగించిన ల్యాబ్ టెక్నీషియన్ అందర్నీ ఉద్యోగాల్లోకి తీసుకోవాలి సూపర్డెంట్ పనితీరుపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని కావున వారి పనితీరుపై కూడా సమగ్ర విచారణ జరపాలని బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి సిద్దిపేట జిల్లా కమిటీగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు దబ్బేట ఆనంద్ దబ్బేట భగవాన్,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులను తొలగించండి, పొలిమేర హద్దు సమస్యను పరిష్కరించండి .. సర్పంచ్ ఓజాల్ యాదవ్

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 07:



సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓజాల్ యాదవ్ ఆధ్వర్యంలో మండల అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఓజాల్ యాదవ్ మాట్లాడుతూ మా గ్రామ పరిధిలో వైన్ షాపు యజమానులు అక్రమంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్నారు. ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తూ, సమయం పాటించకుండా 24 గంటలు తెరిచి ఉంచుతున్నారు. దీనివల్ల గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోంది. యువత చెడుదారి పడుతున్నారు. మహిళలు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నాయివెంటనే ఎక్సైజ్ శాఖ దాడులు నిర్వహించి బెల్టు షాపులను పూర్తిగా మూసివేయాలని కోరారు. గ్రామ శివారులోని పొలిమేర హద్దుల విషయంలో చాలా కాలంగా వివాదం కొనసాగుతోంది. సర్వే నెంబర్లలో హద్దు రాళ్లు లేకపోవడం వల్ల రైతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. రెవెన్యూ, సర్వే అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి రీ-సర్వే చేసి శాశ్వతంగా హద్దు రాళ్లు వేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై ఎంపీడీఓ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## విఠలాపూర్‌లో వైభవంగా ఎల్లమ్మ--పోచమ్మ తల్లి బోనాల పండుగ

ఆలయ అభివృద్ధికి రూ.10000/- పది వేల రూపాయలు విరాళం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 07:



చిన్నకోడూరు మండలం విఠలాపూర్ గ్రామంలో ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవార్లను ప్రార్థించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సహకారంగా రూ.10,000/- (పదివేల రూపాయలు) విరాళంగా అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని వంగ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగరాణి, ఎల్లం యాదవ్, ఉపసర్పంచ్ పుచ్చకాయల యాదవ రెడ్డి, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొని బోనాల పండుగను విజయవంతం చేశారు.

## అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నేతల అరెస్టుపై సత్తుపల్లిలో గర్జించిన గులాబీ దండు

సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :



సత్తుపల్లి: తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల పోలీసుల వ్యవహారశైలిని నిరసిస్తూ సత్తుపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ పాల్గొని ఆందోళన చేపట్టాయి. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో నల్ల కండువాలు, నల్ల జెండాలతో జీవీ మాల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అసెంబ్లీకి నల్ల టీషర్టులు ధరించి వెళ్లిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోవడం, పలువురు నేతలను అదుపులోకి తీసుకోవడాన్ని సండ్ర వెంకట వీరయ్య తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను ప్రశ్నించడం ప్రతిపక్షం హక్కు అని, ప్రశ్నించే గొంతును అడ్డుకోవడం సరికాదని అన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు తదితర నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. "పార్లమెంట్‌లో నల్ల దుస్తులతో నిరసన తెలిపే హక్కు ఉంటే.. తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు అదే హక్కు ఎందుకు ఉండకూడదు?" అని సండ్ర ప్రశ్నించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా లేవనెత్తడం ప్రతిపక్ష బాధ్యత అని, ప్రతిపక్ష నేతలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.

**1000 రోజుల పాలనపై కాంగ్రెస్‌ను నిలదీసిన సండ్ర**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీల అమలుపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మహిళలకు నెలకు రూ.2,500, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, విద్యార్థులకు స్కూటర్లు, కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌లో తులం బంగారం, అర్హులైన పేదలకు ఇళ్లు తదితర హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు. అసెంబ్లీ నుంచి గ్రామస్థాయి వరకు ప్రజల గొంతుకగా గులాబీ జెండా నిరంతరం పోరాడుతుందని అన్నారు. అనంతరం ప్రజల నుంచి సేకరించిన వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ప్రజావాణిలో అధికారులకు సండ్ర వెంకట వీరయ్య సమర్పించారు.

## కరెంట్ పోల్స్ సమస్యను పరిష్కరించాలి.---- సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-



ఇల్లందు మండలం విజయలక్ష్మీ నగర్ గ్రామపంచాయతీలో ఉన్న ఐరన్ కరెంట్ పోల్స్ ను తొలగించి సిమెంట్ పోల్స్ లో ఏర్పాటు చేయాలని ఇప్పటికే పలు దఫాలుగా ఏయి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని సమస్య పరిష్కారం కాకపోవడం తో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఐరన్ కరెంట్ పోల్ సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే. ధన్సింగ్ ఏ యి ని పిలిచి వెంటనే సమస్య పరిష్కరించాలని వీలైనంత త్వరగా సిమెంట్ పోల్ ఏర్పాటు చేయాలని ఆదేశించినట్టు ఆయన తెలిపారు. ఏ యి స్పందిస్తూ ఇప్పటికే ఎస్టిమేట్ చేసి పంపామని త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు ఎంపీడీవో కి, ఏఈ కు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా సమస్యలపై ప్రజావాణి లో వినతి

అక్షర కలం/ కారేపల్లి:

అర్ధాంతరంగా ఆపిన డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు ఇవ్వాలని, కారేపల్లి లోని బస్ బస్ షెల్టర్ నిర్మించాలని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సింగరేణి మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు విద్యార్థులకు ఎంతో అవసరమైన ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకోవడానికి ముఖ్యమైన డేటా బర్త్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం దుర్మార్గమని జీవితాలతో ఆడుకోవడమే నని విమర్శించారు. ప్రస్తుతం డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ కావాలంటే సివిల్ కోర్టుకు వెళ్లాలని ప్రభుత్వాన్నిబంధనలు చెబుతున్నాయని ఇది ఎంతమందికి సాధ్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ప్రజలకు అందుబాటులో ఉండే కార్యాలయాలు ఉండగా సివిల్ కోర్టుకు అప్పజెప్పడం ఏమిటని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఆగస్టు 6 నుంచి ఆపు చేసిన డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లను వెంటనే ఇవ్వడం ప్రారంభించాలని వినయ్ కుమార్ పేర్కొన్నారు. కారేపల్లి మండల కేంద్ర గ్రామం కావడం వలన ప్రజలు నిత్యం కారేపల్లి లో వివిధ రకాల పనుల నిమిత్తం వేలాదిగా ప్రయాణిస్తుంటారని అటువంటి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ మరియు సినిమా హాల్ సెంటర్ల లో కనీసం జనం నిలబడడానికి బస్ షెల్టర్ లేని దుస్థితి నెలకొన్నదని వీటిని నిర్మాణం వెంటనే చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని లేని పక్షంలో ప్రజలను కూడగట్టి ప్రజా పోరాటాల నిర్మిస్తామని ఆదర్ల వినయ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు దిలీప్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# అంతర్జాతీయ క్రికెట్ స్మృతి మంధాన రికార్డులు

భారత మహిళల క్రికెట్ స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన .. ఆసియాకప్ 2026లో సెంచరీతో అంతర్జాతీయ క్రికెట్‌లో రికార్డుల బూజు దులిపేసింది. ఎన్నో ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న రికార్డులను ఆమె తన ఒక్క ఇన్నింగ్స్‌తో బ్రేక్ చేసింది. దుబాయ్ వేదికగా హాంకాంగ్‌తో జరిగిన మహిళల ఆసియా కప్ 2026 మ్యాచ్‌లో 124 పరుగులు చేసింది మంధాన. దీంతో భారత మాజీ సారథి మిథాలీ రాజ్ పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును అధిగమించింది. మిథాలీ అంతర్జాతీయ క్రికెట్‌లో సాధించిన 10,868 పరుగుల మైలురాయిని దాటి, ప్రస్తుతం 10,880 పరుగులతో ప్రపంచంలోనే అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్‌గా అగ్రస్థానంలో నిలిచింది.కేవలం పరుగుల రికార్డే కాకుండా, అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో అత్యధిక సెంచరీల రికార్డును కూడా స్మృతి మంధాన తన ఖాతాలో వేసుకుంది. హాంకాంగ్‌తో సెంచరీతో తన శతకాల సంఖ్యను మంధాన 18కి పెంచుకుంది. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మెగ్ లాన్నింగ్ (17 సెంచరీలు)ను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. మహిళల క్రికెట్‌లో పదివేల పరుగుల క్లబ్‌లో ఉన్న సూజీ బేట్స్, చార్లెట్ ఎడ్వర్డ్స్, స్టెఫానీ టైలర్ వంటి క్రికెటర్ల సరసన నిలిచిన మంధాన, అత్యంత వేగంగా ఈ ఘనత సాధించి భారత్ గర్వపడేలా చేసింది. అంతేకాకుండా మహిళల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 4 వేర్వేరు క్యాలెండర్ సంవత్సరాలలో 500కు పైగా పరుగులు సాధించిన తొలి క్రికెటర్‌గా మంధాన నిలిచింది. 2026కు ముందు, ఆమె 2018, 2022, 2024 సంవత్సరాలలో ఈ మైలురాయిని అధిగమించింది.




# మంధానకు ఇంకెప్పుడు కెప్టెన్సీ ఇస్తారు?:

మహిళల ఆసియా కప్‌లో హాంకాంగ్‌పై 124 పరుగులతో చెలరేగి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా స్మృతి మంధాన నిలిచింది. ఈ రికార్డుల పర్వం వేళ భారత మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ డయానా ఎడుల్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైస్ కెప్టెన్‌గా ఉన్న 30 ఏళ్ల స్మృతి మంధానను తక్షణమే టెస్టులు, వన్డేలు, టీ20లు అనే తేడా లేకుండా మూడు ఫార్మాట్లలోనూ భారత జట్టుకు పూర్తిస్థాయి కెప్టెన్‌గా ప్రకటించాలని అమితా శర్మ నేతృత్వంలోని జాతీయ ఎంపిక కమిటీని కోరారు. ప్రస్తుత సారథి హర్మన్‌ప్రీత్ కౌర్‌ను జట్టు నుంచి తొలగించాలని తాను అనడం లేదని, కానీ ఆమె వయసు ఇప్పటికే 37 ఏళ్లకు చేరిందని డయానా గుర్తు చేశారు. హర్మన్ నుంచి కెప్టెన్సీ ఒత్తిడిని తొలగిస్తే ఆమె స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి మిడిల్ ఆర్డర్‌లో పరుగులు సాధించగలదని అభిప్రాయపడ్డారు. “మనం ప్రతిసారీ ఓపెనర్లపైనే ఆధారపడలేం కదా. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్ ఫామ్ జట్టు విజయాలకు ఎంతో ముఖ్యం. అందుకే స్మృతికి కెప్టెన్సీ ఇచ్చి, హర్మన్‌ను సీనియర్ ప్లేయర్‌గా కొనసాగించాలి” అని డయానా విశ్లేషించారు. ప్రస్తుతం స్మృతి మంధాన మంచి ఫామ్‌తో పాటు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉందని, నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి ఇది సరైన సమయమని డయానా పేర్కొన్నారు. స్మృతి సుదీర్ఘకాలం కెప్టెన్‌గా ఉండే అవకాశం ఉంటుందని, ఆమెకు డిప్యూటీగా జెమీమా రోడ్రిగ్స్ లేదా షఫాలీ వర్మలను వైస్ కెప్టెన్లుగా నియమించి భవిష్యత్ సారథులుగా తీర్చిదిద్దవచ్చని సూచించారు. కనీసం పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనైనా స్మృతికి కెప్టెన్సీ ఇచ్చి, టెస్టుల్లో హర్మన్‌ను కొనసాగించినా పర్లేదని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా, కెప్టెన్సీకి తాను సిద్ధంగానే ఉన్నానని స్మృతి ఇప్పటికే ప్రకటించడం గమనార్హం. మరోవైపు మిథాలీ రాజ్ ఆల్‌టైమ్ పరుగుల రికార్డును మంధాన అధిగమించడంపై మిథాలీ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. “ఒక సాధారణ క్రీడాకారిణిగా కెరీర్ ప్రారంభించి అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా స్మృతి ఎదిగిన తీరును చూశా. నా రికార్డును దాటి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన మహిళా క్రికెటర్‌గా ఆమె నిలవడం సంతోషంగా ఉంది” అని మిథాలీ పోస్ట్ చేశారు.

# మహిళల ఆసియాకప్‌లో భారత్ జోరు..

మహిళల ఆసియాకప్ 2026లో భారత్ వరుసగా రెండో విజయం సాధించింది. గురువారం దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచులో హాంకాంగ్‌ను 137 పరుగుల తేడాతో చిత్తు చేసింది. భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డు సెంచరీతో టీమిండియా ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 193/5 రన్స్ చేసింది. అనంతరం హాంకాంగ్‌ను 56 పరుగులకు ఆలౌట్ చేసింది. దీంతో గ్రూప్-ఏలో అగ్రస్థానంలో నిలిచింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు మంధాన, షఫాలీ వర్మ (28) శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు వేగంగా పరుగులు జోడించి జట్టుకు బలమైన పునాది వేశారు. 8 ఓవర్లలో 74 పరుగులు జోడించారు. షఫాలీ అవుటైన తర్వాత కూడా మంధాన తన దాడిని కొనసాగించింది. ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లతో మంధాన స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. హాంకాంగ్ బౌలర్లను ఊచకోత కోస్తూ.. ఆమె కేవలం 64 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్లతో 124 పరుగులు చేసింది. ఆరంభంలో కాస్త నిలకడగా ఆడినా, కుదురుకున్నాక హ్యాట్రిక్ సిక్సర్లు బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. మంధాన రాణించినా మిగతా బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. ప్రతికా రావల్ (10), రిచా ఘోష్ (11), హర్మన్ ప్రీత్ కౌర్ (10) విఫలమయ్యారు. దీంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 193 పరుగుల భారీ స్కోరు సాధించింది. 194 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన హాంకాంగ్ జట్టుకు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. నందిని శర్మ ఆరంభంలోనే వికెట్ తీసి హాంకాంగ్ పతనాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత స్పిన్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ, ప్రేమా రావత్, శ్రీ చరణిలు వరుస వికెట్లతో విరుచుకుపడటంతో హాంకాంగ్ కోలుకోలేకపోయింది. కేవలం 36 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన ఆ జట్టు, చివరి ఆరు వికెట్లను కేవలం 18 బంతుల వ్యవధిలోనే కోల్పోయి 16.2 ఓవరలలో 56 పరుగులకే ఆలౌటైంది. భారత్ 137 పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ అత్యుత్తమంగా రాణించి కేవలం 9 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టింది. ఆమెకు తోడుగా నందిని శర్మ (2/6), ప్రేమా రావత్ (2/12), శ్రీ చరణి (2/16) తలో రెండు వికెట్లు తీసి హాంకాంగ్ పతనాన్ని శాసించారు. ఈ విజయంతో భారత జట్టు గ్రూప్-ఏలో అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. ఈ టోర్నీలో తమ తదుపరి మ్యాచులో భారత్.. సెప్టెంబర్ 5న పాకిస్థాన్‌తో తలపడనుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA




# ‘ఆర్‌సీ 17’కి అంతా సిద్ధం?

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన ‘పెద్ది’ చిత్రం రూ. 400 కోట్లకు పైగా వసూళ్లతో అఖండ విజయం సాధించిన జోష్‌లో ఉన్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, తన తదుపరి ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమయ్యారు. ‘రంగస్థలం’ వంటి చారిత్రాత్మక ఇండస్ట్రీ హిట్ తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రానున్న ‘=జ17’ ముహూర్తపు వేడుకలను రాబోయే దసరా పండుగ సందర్భంగా నిర్వహించి, నవంబర్ నుంచి మైత్రీ మూవీ మేకర్స్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది.ఈ చిత్రంలో హీరోయిన్‌గా రష్మిక మందానా, రుక్మిణి వసంత్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ‘ఉప్పెన’ ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న రూటెడ్ స్పోర్ట్స్ డ్రామా ‘పెద్ది’ ఇటీవలే బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని అందుకుంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో మెరిసిన ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎ.ఆర్. రెహమాన్ అందించిన స్వరాలు ప్రాణంగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను కొల్లగొట్టి ‘పెద్ది’ చరణ్ కెరీర్లోనే సోలో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ భారీ విజయం అందించిన జోష్‌తో ఉన్న రామ్ చరణ్ తన నెక్ట్స్ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో సుకుమార్- రామ్‌చరణ్ కాంబినేషన్లో వచ్చిన ‘రంగస్థలం’ బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డుల్ని క్రియేట్ చేసిందో తెలిసిందే. చిట్టిబాబు పాత్రలో రామ్ చరణ్ ఒదిగిపోయిన తీరు, సుకుమార్ అద్భుత దర్శకత్వ ప్రతిభ వెండితెరపై ఒక క్లాసిక్‌గా నిలిచాయి. ఆ ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ ‘=జ17’పై మొదటి నుంచే భారీ హైప్ నెలకొంది. అయితే ‘పెద్ది’ షూటింగ్ సమయంలో చరణ్ చేతికి గాయం కావడం, శస్త్రచికిత్స తర్వాత వైద్యుల సలహాతో విశ్రాంతి తీసుకోవడంతో ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందా అని అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఎదురుచూపులకు తెరపడనుంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ వ్యవహారాలన్నీ ముగింపు దశకు చేరుకున్నాయి. రాబోయే దసరా పండుగ శుభదినాన ఈ సినిమా ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అనంతరం నవంబర్ మొదటి వారం నుంచే రెగ్యులర్ షూటింగ్ నిరవధికంగా జరపాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ‘రంగస్థలం’లో చరణ్‌ని గ్రామీణ యువకుడిగా, ‘పుష్ప’లో అల్లు అర్జున్‌ను మాస్ అవతారంలో చూపించిన సుకుమార్.. ‘=జ17’ కోసం పూర్తి భిన్నమైన పంథాను ఎంచుకున్నారు. ఈసారి పూర్తి అర్బన్ బ్యాక్‌డ్రాప్‌లో, సరికొత్త స్టైలిష్ కాన్సెప్ట్‌తో కథను మలిచారు. ఈ పాత్ర స్వభావానికి అనుగుణంగా చరణ్ తన రూపురేఖలను పూర్తిగా మార్చుకోనున్నారు. ‘పెద్ది’ సినిమాలో పవర్‌ఫుల్ ఫిజిక్‌తో కనిపించిన ఆయన, ఈ సినిమా కోసం సుమారు 15 కిలోల వరకు బరువు తగ్గి, ఎంతో స్లిమ్‌గా, క్లాసీగా కనిపించబోతున్నారట. చరణ్ కెరీర్‌లోనే ఇది మోస్ట్ పవర్‌ఫుల్ మేకోవర్‌గా నిలుస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో రామ్ చరణ్ సరసన హీరోయిన్‌గా నటించేందుకు నేషనల్ క్రష్ రష్మిక మందానా, రుక్మిణి వసంత్‌ల పేర్లను పరిశీలిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

# నోరుపారేసుకున్న నటి కస్తూరి

కొందరు సెలబ్రిటీలు ఏం మాట్లాడినా, ఏం చేసినా ఖచ్చితంగా వివాదాస్పదం అవుతుంది. ఈ కోవలోకే వస్తారు తమిళ నటి కస్తూరి శంకర్. మనసులో ఎలాంటి భావం ఉన్నా ఉన్నది ఉన్నట్లు ముఖం మీద చెప్పడంతో ఈమె ముందు వరుసలో ఉంటారు. తొలి నుంచి డేరింగ్ అండ్ డాషింగ్ బిహేవియర్‌తో ఏరికోరి వివాదాల్లో చిక్కుకున్నారు కస్తూరి. సినీరంగంలో మహిళలపై వేధింపులు, క్యాస్టింగ్ కౌచ్‌తో పాటు తమిళనాడులో ఉంటున్న తెలుగువారిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి జైలుకు కూడా వెళ్లొచ్చారు. ఆ తర్వాత కాస్త సైలెంట్ అయినప్పటికీ తిరిగి యాక్టీవ్ అయ్యారు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తుతం హీరో పాత్రలను చూపిస్తున్న విధానంపై కస్తూరి శంకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 1991లో ఆతా ఉన్ కోయిలే సినిమా ద్వారా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఆమె.. మూడున్నర దశాబ్దాల కెరీర్‌లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వందకు పైగా చిత్రాల్లో నటించారు. నిప్పు రవ్వ, గాడ్ ఫాదర్, సొగ్గాడి పెళ్లాం, మెరుపు, చిలక్కొట్టుడు, అన్నమయ్య, మా ఆయన బంగారం, ఆకాశ వీధిలో, డాన్ శీను, శమంతకమణి, సింబా వంటి సినిమాలతో తెలుగువారిని పలకరించారు. కెరీర్ పీక్స్‌లో ఉండగానే పెళ్లి చేసుకున్న కస్తూరి ఆ తర్వాత తన కెరీర్‌కు కొన్నాళ్లు బ్రేక్ ఇచ్చి ఫ్యామిలీ, పిల్లల కోసం అంకితమయ్యారు. ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన కస్తూరి.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారిపోయారు. సినిమాలే కాదు బుల్లితెరపైనా ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకులను అలరిస్తున్నారు. తెలుగులో ఆమె నటించిన గృహలక్ష్మీ సీరియల్.. ప్రేక్షకులకు కస్తూరిని దగ్గర చేసింది. ప్రస్తుతం ధర్మస్థల నియోజకవర్గం అనే తెలుగు మూవీలో కస్తూరి శంకర్ నటించారు. ఇందులో నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్‌లో కస్తూరి నటించినట్లుగా వార్తలు వస్తున్నాయి. మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై మేరుం భాస్కర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుమన్, సాయికుమార్, నటరాజ్, రాయంచ కొక్కుర, వరుణ్ సందేశ్, వితికా షేరులు ఈ సినిమాలో కీలకపాత్రలు పోషించారు. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 4న ధర్మస్థల నియోజకవర్గం మూవీ వరల్డ్ వైడ్‌గా విడుదలైంది. ఈ సినిమా ప్రమోషన్స్ కార్యక్రమాల్లో భాగంగా చిత్ర యూనిట్ ఓ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడారు. ఈ మధ్యకాలంలో అన్ని రకాల సినిమాలు వస్తున్నాయి. సినిమాను సినిమాగానే చూడాలని ఒకపక్క ఉంది. తెలుగు సినిమాలు చూస్తూ పెరిగిన దానిని, మాయాబజార్.. కృష్ణార్జున యుద్ధం, ప్రేమాభిషేకం లాంటి సినిమాలు చేసి పెరిగాను. అప్పుడు చూస్తే తెలుగు సినిమాల్లో హీరోలంటే దేవుడు.. దేవుడి అవతారాలు కనిపించేవి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# డాక్టర్ సుంకరి రాజారామ్‌కు ఘన వీడ్కోలు

**అక్షరకలం దేవరకొండ:**

దేవరకొండలోని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) గ్రంథ పాలకుడు డాక్టర్ సుంకరి రాజారామ్ పదవీ విరమణ సందర్భంగా కళాశాల ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, మిత్రులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు.. డాక్టర్ రాజారామ్ గ్రంథాలయ అభివృద్ధికి, విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. విధులను జ్ఞాన సేవగా భావించి అంకితభావంతో పనిచేసిన



ఆయన సౌమ్య స్వభావం, బాధ్యతాయుత పనితీరు అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యం, ఆనందంతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, ఎగ్జామినేషన్ కంట్రోలర్ జి. లింగారెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. పృథు, ఎన్సీసీ ఆఫీసర్ ఆర్. నాగేంద్ర, సీపీడీసీ, అలుమ్ని సభ్యులు, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్గొండకు జాతీయ ప్రతిష్ట

## -- స్వచ్ఛ వాయు సర్వేక్షణ - 2026’లో దేశంలోనే 2వ ర్యాంక్




**అక్షరకలం నల్గొండ**

కేంద్ర పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్డు స్థాయి స్వచ్ఛ వాయు సర్వేక్షణ--2026 (ఎన్సిఏపి ) లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిష్టాత్మక గుర్తింపు సాధించింది. దేశవ్యాప్తంగా 130 పట్టణ స్థానిక సంస్థలు పోటీపడగా, కేటగిరీ--3లో నల్గొండలోని డివిజన్ నంబర్--16 జాతీయ స్థాయిలో 2వ ర్యాంక్ దక్కించుకుంది. న్యూఢిల్లీలోని ఇందిరా పర్యావరణ భవనంలో జరిగిన స్వచ్ఛ వాయు దివస్ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ బి. వంశీకృష్ణ, కార్పొరేటర్ పెరిక స్వాతి ఈ అవార్డుతో పాటు రూ.20 లక్షల నగదు బహుమతిని స్వీకరించారు. గాలి నాణ్యత మెరుగుదల, ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, పచ్చదనం పెంపు, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ( ఎంఆర్ఎఫ్ ) ప్లాంట్ వంటి పర్యావరణ హిత చర్యలకు ఈ గుర్తింపు లభించింది. మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో నల్గొండను తెలంగాణలోనే నంబర్--1 కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామని మేయర్ తెలిపారు.

# ఎస్ఐఆర్ స్పీడప్

## ఓటర్ల లిస్ట్ స్కేనింగ్ లో యంత్రాంగం

## ఫామ్-7, 8లకు ప్రత్యేక క్యాంపులు

## సీఈఓ సుదర్శన్ రెడ్డికి జిల్లా పురోగతిని వివరించిన కలెక్టర్ చంద్రశేఖర్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ఎస్ఐఆర్--2026 ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి పి. సుదర్శన్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్--2026 ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని జిల్లా



కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో నోటీసులు జారీ చేసిన కేసుల తదనంతర ప్రక్రియ కొనసాగుతోందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేస్తామని చెప్పారు. డాక్యుమెంటేషన్ పరిశీలన,విచారణ ప్రక్రియ కొనసాగుతోందని, డాక్యుమెంట్లు లేని కేసులకు అవసరమైన పత్రాలను త్వరగా సేకరించి ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఫామ్--7, ఫామ్--8లను సిద్ధంగా ఉంచుకోవాలని బీఎల్ఓలను ఆదేశించడమే కాకుండా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై వివరించామని సీఈఓ కి తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, ఏఈఆర్ఓలు నోటీసులు జారీచేసిన ఓటర్లు సమర్పించిన డాక్యుమెంట్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత సమయంలోపు పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లారెవెన్యూ అధికారి దశరథ, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహం తరలిస్తుండగా ప్రమాదం

## --విద్యుత్ వైర్లు తగిలి విగ్రహం ధ్వంసం



**అక్షరకలం దేవరకొండ**

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం కుర్మేడు సమీపంలో సోమవారం వినాయక విగ్రహాన్ని తరలిస్తుండగా తీవ్ర అపశృతి చోటుచేసుకుంది. హైదరాబాద్–మిర్యాలగూడ ప్రధాన రహదారిపై లారీలో వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తుండగా, మార్గమధ్యంలో రోడ్డుకు అడ్డంగా తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ వైర్లు విగ్రహానికి తగలడంతో ప్రమాదం జరిగింది. విద్యుత్ వైర్లు తగలడంతో లారీలోని వినాయక విగ్రహం తీవ్ర ఒత్తిడికి గురై కిందపడి విరిగిపోయింది. ప్రమాద తీవ్రతకు విద్యుత్ వైర్లు రోడ్డుపై ప్రమాదకరంగా వేలాడటంతో ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న బస్సులు, లారీలు మరియు ఇతర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, ఆ మార్గంలో విద్యుత్ సరఫరాను తక్షణమే నిలిపివేశారు. అనంతరం సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది, రోడ్డుపై వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేసి ప్రమాదాన్ని నివారించారు. వైర్ల మరమ్మతులు పూర్తి కావడంతో నిలిచిపోయిన వాహనాల రాకపోకలను అధికారులు పునరుద్ధరించారు. వినాయక చవితి వేళ విగ్రహం ధ్వంసం కావడంతో భక్తులు తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. రోడ్లపై తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ వైర్ల పట్ల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు.

# కాంగ్రెస్ పాలనపై బిఆర్ఎస్ ధ్వజం

## -- నల్గొండ కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పణ

**అక్షరకలం నల్గొండ**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలనను నిరసిస్తూ, ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో సుమారు 300 మందికి పైగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్‌ను కలిశారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, 420 హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు ముగిసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా హామీలను నెరవేర్చకపోతే ప్రజాక్షేత్రంలో తీవ్ర ప్రజా ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన..**



అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అసెంబ్లీ ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడాన్ని, మాజీ మంత్రి హరీష్ రావు, మహిళా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిపై పోలీసుల దాష్టీకాన్ని తీవ్రంగా ఖండించారు. సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిపై దాడి చేసి గాయపరచడాన్ని నిరసించారు. కాంగ్రెస్ పార్టీకి పోయేకాలం దాపురించిందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాక్షస పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, రేగట్టే మల్లిఖార్జున రెడ్డి,



నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, మైనం శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, నగర పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మారగోని గణేష్, బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్, దొడ్డి రమేష్, పెరిక యాదయ్య, పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్, కుందూరి ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, రావుల శ్రీనివాసరెడ్డి, పల్లె రంజిత్, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, గంజి రాజేందర్, మాతంగి అమర్, పెరిక కరణ్, జయరాజ్, దండంపెల్లి సత్తయ్య, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిలకమర్రి శివారులో చిరుత సంచారం పుకార్లే -- అటవీ శాఖ అధికారుల స్పష్టత

**అక్షరకలం దేవరకొండ**



నల్గొండ జిల్లా పీఏపల్లి మండలం చిలకమర్రి గ్రామం మరియు దాని పరిసర శివారు ప్రాంతాలలో చిరుతపులి సంచరిస్తోందంటూ సామాజిక మాధ్యమాల్లో వ్యాపించిన వార్తలపై అటవీ శాఖ అధికారులు స్పందించారు. ఈ వార్తల నేపథ్యంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చేపూరి రాములు తమ సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకుని క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఆదివారం రాత్రి నుంచి సోషల్ మీడియాలో చిరుత సంచారంపై ప్రచారం సాగడంతో అటవీ ప్రాంతాన్ని, వ్యవసాయ పొలాలను అధికారులు జల్లెడ పట్టారు. చిరుత అడుగుజాడలు (పాదముద్రలు) మరియు ఇతర ఆధారాల కోసం క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అయితే, అక్కడ చిరుతపులి సంచరించినట్లు ఎటువంటి ఆనవాళ్లు లభించలేదని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాములు స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మి ప్రజలు మరియు రైతులు అనవసరంగా భయాందోళనలకు గురికావద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఏదైనా అనుమానాస్పద జంతువుల సంచారం కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# నాంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సౌకర్యాల లేమి

## -- తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు, సిబ్బంది

**అక్షరకలం నాంపల్లి**

నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కనీస వసతులు లేక ప్రజలతో పాటు సిబ్బంది కూడా అవస్థలు పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం ప్రతినిత్యం కార్యాలయానికి వచ్చే అర్జీదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాయిలెట్లు దీర్ఘకాలంగా వినియోగంలో లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. కనీసం తలుపులు కూడా సరిగ్గా లేకపోవడంతో అత్యవసర వేళల్లో మహిళలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై సిబ్బందిని ప్రశ్నించగా, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిధుల కొరత కారణంగా పనులు చేపట్టలేకపోతున్నామని తెలుస్తోంది. మరోవైపు కార్యాలయ పరిసరాల్లో శుభ్రత కరువైంది. చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు క్రమం తప్పకుండా శుభ్రం చేయకపోవడంతో కార్యాలయంలో చెదలు పడుతున్నాయి. దీనివల్ల ముఖ్యమైన ప్రభుత్వ రికార్డులు





పాడైపోయే ప్రమాదం ఉందని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

?గతంలో అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ స్పందించి కార్యాలయ పరిసరాలను శుభ్రపరుచడంతో పాటు టాయిలెట్లకు మరమ్మతులు చేయించాలని, కార్యాలయ నిర్వహణను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**అక్షరకలం బిబినగర్**



?బీబీనగర్ మండలం రాఘవపురానికి చెందిన మేకల చిన్న బాలయ్య అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని స్థానిక నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ (పిఏసిఎస్ ఛైర్మన్) -- రూ.5,000 ?సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ (సర్పంచ్) -- రూ.3,000 ?సిలువేరు కవిత మహేష్ (ఉపసర్పంచ్) --రూ.2,000 ?మేకల కుమారస్వామి కాంగ్రెస్ గ్రామ శాఖ -- 2,000 ?రక్తని పూర్ణిమ కుమార్ (వార్డు సభ్యులు) -- రూ.1,500, అంబటి కిషన్ -- 25 కిలోల బియ్యం ?ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తోరుపునూరి రవి, రక్తని కృష్ణ, నాయకులు అంబటి చంద్రయ్య, కోర్ని చంద్రయ్య, మేకల మల్లేష్, కోర్ని పాండు, మేకల రమేష్, మేకల బలరాం, మేకల కృష్ణ, కోర్ని భీములు, గొలనుకొండ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ సబ్‌కలెక్టర్‌గా కరోలిన్ చింగ్ తీయన్ మావి బాధ్యతల స్వీకరణ

**అక్షరకలం దేవరకొండ**



నల్గొండ జిల్లా దేవరకొండ రెవెన్యూ డివిజన్ నూతన సబ్‌కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కరోలిన్ చింగ్ తీయన్ మావి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఆర్డీవో పద్మప్రియ బదిలీ కావడంతో, వారి స్థానంలో సబ్‌కలెక్టర్ హోదా అధికారిని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్న నూతన సబ్‌కలెక్టర్‌కు సిబ్బంది, అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె కార్యాలయ బాధ్యతలను స్వీకరించి విధులు ప్రారంభించారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**అక్షర కలం, ్యల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07:**

రాష్ట్రంలో నిలిచిపోయిన 14,000 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టడం దుర్మార్గమన్నారు. ఫీజులు చెల్లించలేక, సర్టిఫికేట్లు అందక అనేకమంది విద్యార్థులు చదువులను మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల చెల్లింపుతో నిమిత్తం లేకుండా విద్యార్థుల సర్టిఫికేట్లను కాలేజీ యాజమాన్యాలు ఆపకుండా వెంటనే ఇచ్చేలా ఒక ప్రత్యేక జీవో ను జారీ చేయాలని డిమాండ్ చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఫైళ్లకే పరిమితం కావొద్దు.. పరిష్కారమే ముఖ్యం

## --- ప్రజావాణి అర్జీలు, టీబీ నిర్మూలన, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై కలెక్టర్ చంద్రశేఖర్ మార్గదర్శకాలు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





మండల ప్రత్యేక అధికారులు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతివారం మండలంలో సమీక్షించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు .ఆ నివేదిక ఆధారంగా ప్రతి శుక్రవారం సమీక్షించడం జరుగుతుందని అన్నారు. ప్రజవాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం. జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సోమవారం సుమారు( 88) మంది దరఖాస్తుదారులు వారి సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు, అధికారులకు విజ్ఞాపనలు అందజేశారు. ఈ దరఖాస్తులలో వ్యక్తిగత సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అంతేకాక ఉద్యోగ, ఉపాధి, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత జిల్లా కలెక్టర్ ఎప్పటిలాగే జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో భాగంగా నోటీసులు జారీ చేసిన ఓటర్లకు సంబంధించి నిర్వహిస్తున్న విచారణ పురోగతిని పెంచాలన్నారు. జారీచేసిన ప్రతి నోటీసును ఏ ఈ ఆర్ ఓ లు విచారణ నిర్వహించాలని, ఓటరు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి విచారణ అనంతరం బిఎల్ఓ, , సూపర్వైజర్ల ద్వారా అప్లోడ్ చేయించాలని చెప్పారు. వి బి జి రాంజీ కింద నీటినిలువ కట్టడాలు, సోక్ పిట్లు, పర్కులేషన్ ట్యాంకులు మంజూరు చేయడం జరిగిందని, వాటన్నిటి పై సమీక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలాఖరునాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను పూర్తి చేయాలని, ఈ విషయంలో నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమం వేగవంతం చేసి పూర్తి చేయాలని చెప్పారు .గుడిసెల్లో నివసించే వారికి సంబంధించిన వివరాలు రెండు నియోజకవర్గాలకు సంబంధించి పూర్తిగా వచ్చాయని, తక్కిన నియోజకవర్గాల వివరాలు కూడా పంపించాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను అన్ని స్థాయిలలో ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ,ప్రతి సోమవారం జిల్లా, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. చేయూత పెన్షన్లకు సంబంధించి పరిశీలన వివరాలను సమర్పించాలన్నారు. టి బి ముక్త్ భారత్ అభియాన్ కింద జిల్లాలో టీబిని నిర్మూలించడంలో భాగంగా తక్షణమే జిల్లా, మండల స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ ను ఆదేశించారు. టీబిని నివారించేందుకు తీసుకునే చర్యలపై ప్రతి మండల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, జిల్లాలో ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 1368 మంది టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని, టీబిని పూర్తిగా తగ్గించడంలో భాగంగా తీసుకోబోయే చర్యలపై ముందుగా ప్రాథమిక స్థాయి సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి మండలంలో నలుగురు లేదా ఐదు మందితో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టికాహార లోపం కారణంగా టీబి వచ్చేందుకు అవకాశం ఉందని, అందువల్ల ప్రభుత్వం తరఫున టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు .టీబి వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు జిల్లా, మండల స్థాయి కమిటీలు ప్రజల్లో అవగాహన కల్పించాలని, టిబి నిర్మూలనలో భాగంగా ముందుగా టీబి వచ్చేందుకు అవకాశం ఉన్న వారిని గుర్తించి పరీక్షలు నిర్వహించడం, టీబి సోకిన వారికి నిరంతర చికిత్స చేయడం, చనిపోయే వారి శాతం తగ్గించడం, అలాగే టీబి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం చేయాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రజావాణిలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీల అమలుపై వినతి పత్రం.



**తిరుమలగిరి అక్షర కలం**

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటై 1000 రోజుల అయినా సందర్భంగా ఇచ్చిన భోగస్ 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చనందుకు నిరసనగా ఈరోజు మండల ప్రజావాణిలో గ్రీవెన్స్ లో వెంటనే పార్టీ శ్రేణులు పార్టీ కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందించినారు. ఈ సందర్భంగా పిడిగం నాగయ్య గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి1000 రోజులు పూర్తయిన ఒక్క హామీ అమలు జరగలేదని ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే ప్రజలను వంచించి నట్టేట ముంచిందని వెంటనే ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకపోతే ప్రజల్లో తిరుగుబాటు మొదలై మహా ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కేతావత్ బిక్ష నాయక్ , ఎల్లాపురం సర్పంచు రావులపాటి రాజు, రాజవరం సర్పంచ్ వల్లభాయి వెంకటయ్య, మేగ్య తండా సర్పంచ్ కిరణ్, ఎర్ర చెరువు తండా ఉపసర్పంచ్ రమావత్ రవి నాయక్, నెల్లికల్ ఉప సర్పంచ్ బుర్రి బాలనర్సి పోతుగంటి తిరుమల్, జటావత్ రమేష్ నాయక్, మేకపోతుల కార్తీక్, పోలేపల్లి సత్యం, మునగాల జానకి రాములు, ఇస్లావత్ సీతా నాయక్, లింగాల మొగులయ్య, జటావత్ చందర్, సపోర్ట్ బాలు(దేశ్య బాలు), ఆంగోత్ స్వామి, మారుపాక కాశి, వల్లపు ఎల్లయ్య, పల్లె నరేష్, నలావత్ వెంకట్రావు, ఇరిగి రవి, మూడవత్ రామారావు, రామావత్ రూప్లా నాయక్, రత్యా నాయక్, రమావత్ రవి, బాసిరెడ్డి బిక్షం రెడ్డి, కొచ్చర్ల కోటేష్, బుర్రి శీను, జటావత్ శీను నాయక్, కుర్ర రమేష్, చేన్న పోయిన లక్ష్మయ్య, పాతనబోయిన ఓనమాలు, దండం శీను, జటావత్ బిచ్చు, రామావత్ బగ్గు, డాక్టర్ వెంకన్న, సపావత్ వినోద్, సపావత్ రాగ్యా, బొడ్డుపల్లి బ్రహ్మం, చిట్టాల సాయి, దుగ్గే శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ రాక్షస పాలన పై నిరసన

**అక్షరకలం: తిరుమలగిరి**



అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి లపై పోలీసుల ధమన కాండ తెలంగాణ ప్రభుత్వ రాక్షస రేవంత్ రెడ్డికి నిరసనగా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో అక్రమ అరెస్టులను వెంటనే ఆపి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను బే షరతుగా విడుదల చేయాలని మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు ఈ సందర్భంగా పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ పార్లమెంటులో ఇదే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీలు రాహుల్ గాంధీ మిగతా కాంగ్రెస్ ఎంపీలు నల్ల టిషర్ట్స్ తో పార్లమెంటుకు పోవచ్చు గాని తెలంగాణ అసెంబ్లీలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీషర్టు వేసుకునిపోతే తప్ప ఇదెక్కడి ధ్వంద నీతి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి కాంగ్రెస్ వారి కోనయం బీఆర్ఎస్ వారికి ఓ న్యాయంనా మా మహిళ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మహిళా అని చూడకుండా చీరలాగడం దుశ్శాసన పాలన తలపిస్తుందని సబితా ఇంద్రారెడ్డి నీ మెడలు పట్టి నెట్టడం దుర్మార్గం చర్యా అని వెంటనే వారికి క్షమాపణ చెప్పి బాధ్యులైన పోలీసుల అధికారులపై చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ జిల్లా నాయకులు కేతావత్ బిక్ష నాయక్ , ఎల్లాపురం సర్పంచు రావులపాటి రాజు, రాజవరం సర్పంచ్ వల్లభాయి వెంకటయ్య, మేగ్య తండా సర్పంచ్ కిరణ్, ఎర్ర చెరువు తండా ఉపసర్పంచ్ రమావత్ రవి నాయక్, నెల్లికల్ ఉప సర్పంచ్ బుర్రి బాలనర్సి పోతుగంటి తిరుమల్, జటావత్ రమేష్ నాయక్, మేకపోతుల కార్తీక్, పోలేపల్లి సత్యం, మునగాల జానకి రాములు, ఇస్లావత్ సీతా నాయక్, లింగాల మొగులయ్య, జటావత్ చందర్, సపోర్ట్ బాలు(దేశ్య బాలు), ఆంగోత్ స్వామి, మారుపాక కాశి, వల్లపు ఎల్లయ్య, పల్లె నరేష్, నలావత్ వెంకట్రావు, ఇరిగి రవి, మూడవత్ రామారావు, రామావత్ రూప్లా నాయక్, రత్యా నాయక్, రమావత్ రవి, బాసిరెడ్డి బిక్షం రెడ్డి, కొచ్చర్ల కోటేష్, బుర్రి శీను, జటావత్ శీను నాయక్, కుర్ర రమేష్, చేన్న పోయిన లక్ష్మయ్య, పాతనబోయిన ఓనమాలు, దండం శీను, జటావత్ బిచ్చు, రామావత్ బగ్గు, డాక్టర్ వెంకన్న, సపావత్ వినోద్, సపావత్ రాగ్యా, బొడ్డుపల్లి బ్రహ్మం, చిట్టాల సాయి, దుగ్గే శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమ ఫలాలు...

**సర్పంచ్ మంజుల, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకన్న**

**రేషన్ కార్డుల పంపిణీ..**



**తుంగతుర్తి సెప్టెంబర్ 7 (అక్షర కలం)**

కాంగ్రెస్ పాలనలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని సర్పంచ్ చిలకల మంజుల వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామపంచాయతీ ఆవరణంలో లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. గత ప్రభుత్వం రేషన్ కార్డు లేకుండా పేద ప్రజలను అనేక సంక్షేమ పథకాలకు దూరం చేసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే లక్షలాది మందికి నూతనంగా రేషన్ కార్డులను అందజేసిందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకం ఏదైనా రేషన్ కార్డుతో ముడిపడి ఉండడంతో గతంలో అర్హులు ఎంతోమంది సంక్షేమ పథకాలకు దూరమయ్యారని ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయనిఅన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ అనేబోయిన శ్రీకాంత్, మాజీ సర్పంచ్ చంద వెంకన్న, పాలకవర్గ సభ్యులు, డీలర్ అంజిరెడ్డి, మాదగాని యాకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలకు కృషి.**

**హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే.**

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**



గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, వైద్యాధికారులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గద్వాల హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో వారు మాట్లాడారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని, వైద్యులు వారి పరిస్థితిపై పూర్తిస్థాయిలో కేస్ స్టడీ ప్రిపేర్ చేసి అవసరమైన చికిత్స అందించాలన్నారు. అనవసరంగా ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేసే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో వివిధ పనులతో పాటు మరమ్మతులకు ఇప్పటికే రూ. 50 లక్షల నిధులు మంజూరు చేసినందున పనులను వేగవంతం చేయాలన్నారు. రోగులకు అవసరమైన వివిధ పరికరాల కొనుగోలుకు, ఇతర అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ షెల్టర్ హోమ్ నిర్మాణానికి నిధులు ఉన్నందున సరైన స్థలంలో నిర్మించేందుకు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రోగులకు అందించే ఆహార తయారీకి ఆసుపత్రి ఆవరణలోనే క్యాంటీన్ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. 108 సిబ్బంది అత్యవసర సేవలందించాలని, రోగులను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అంబులెన్స్ సేవలు కూడా మెరుగుపరచాలన్నారు. ఆస్పత్రిలో టాయిలెట్స్, డ్రైనేజీ, తాగునీరూ, పార్కింగ్, తదితర సమస్యలన్నీ పరిష్కరించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి సంధ్య కిరణ్మయి, ఆసుపత్రి పర్యవేక్షకులు ఝాన్సీ లక్ష్మి, ఆర్ఎంవో వెంకట దాస్, సొసైటీ సభ్యులు శ్రీధర్ గౌడ్, టీజీ ఎం ఎస్ఐడిసి డిఈ శ్రీనివాసులు, ఏఈ రహీం, వైద్యాధికారులు, తదితరులున్నారు.

## మహమ్మదాబాద్ అభివృద్ధికి ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కృషి

### విజయవంతంగా తొలి బోరు తవ్వకం..

### సమృద్ధిగా నీరు లభ్యం

**మహమ్మదాబాద్, సెప్టెంబరు 7 (అక్షర కలం):**

మహమ్మదాబాద్ మండల కేంద్రంలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపే దిశగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కీలక చర్యలు చేపట్టారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి మండల కేంద్రానికి మంజూరైన మూడు కొత్త బోర్లలో భాగంగా గురువారం తొలి బోరు తవ్వకం పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. తవ్వకంలో సమృద్ధిగా నీరు లభించడంతో స్థానికులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ప్రత్యేక చొరవతో, ఆయన సమక్షంలో బోరు తవ్వకం పనులను ప్రారంభించారు. బోరు తవ్వకంలో నీరు పుష్కలంగా పడటంతో స్థానికుల్లో ఆనందం వెల్లివిరిసింది. వేసవి కాలం ప్రారంభమయ్యేలోపే నీటి ఇబ్బందులను అధిగమించేలా ఎంపీ నిధులతో బోర్లు మంజూరు చేయడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూడు బోర్లను మంజూరు చేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ ప్రత్యేక చొరవ చూపుతున్న డాక్టర్ వెన్న ఈశ్వరప్పకు గ్రామస్థులు, కాలనీవాసులు, బీజేపీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

**మిగిలిన బోర్ల పనులు త్వరలో..**

మంజూరైన మిగిలిన రెండు బోర్ల తవ్వకం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని నాయకులు తెలిపారు. దీంతో మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు కొంతమేర తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంలాల్, ఉపసర్పంచ్ ఈ. పవన్‌కుమార్, మండల అధ్యక్షుడు మూస నర్సింహులు, మండల సీనియర్ నాయకుడు కురువ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పవన్, కాశినాథ్, తిరుమలేష్, హరీష్, తిరుపతిరెడ్డి, హరిప్రసాద్, అనిల్‌తో పాటు బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజావాణికి అధికారుల గైర్హాజరు

**సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలకు తప్పని నిరీక్షణ**

**గద్వాల టౌన్ అక్షరకలం:**

ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం గద్వాల మండలంలో అధికారుల గైర్హాజరుతో నీరుగారుతున్న పరిస్థితి నెలకొంది. ప్రతి సోమవారం నిర్వహించాల్సిన ఈ కార్యక్రమానికి ప్రజలు ఉత్సాహంగా తరలివస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన వారు నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో పాత ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. అయితే నిర్ణీత సమయంలో పలువురు అధికారులు హాజరు కాకపోవడంతో కార్యాలయంలో అధికారుల కోసం ప్రజలు ఎదురుచూస్తూ కనిపించారు. దీంతో ప్రజావాణి నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ ఏ మేరకు ఉందనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ సమస్యల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లకుండా మండల స్థాయిలోనే అధికారులను కలిసి ఫిర్యాదులు అందించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయితే అధికారులు సమయానికి అందుబాటులో లేకపోతే కార్యక్రమం వల్ల ప్రజలకు ప్రయోజనం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిపై సంబంధిత శాఖల ద్వారా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు విధిగా ప్రజావాణికి హాజరయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇకపై ప్రజావాణి కార్యక్రమం పకడ్బందీగా జరిగేలా పర్యవేక్షణ పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# ఖనిజాల లీజుల ద్వారా రెవెన్యూ ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలి.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులకు ఆదేశాలు...

మెదక్, సెప్టెంబర్ 07(అక్షర కలం)

సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ వీడియో సమావేశ హాలులో అదనపు కలెక్టర్. నగేష్,రెవిన్యూ,మైనింగ్, భూముల కొలతల శాఖ, ఇరిగేషన్, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సున్నపురాయి, మాంగనీస్, ఇనుప ఖనిజం, లిథియం మొదలైన ఖనిజాలతో సహా ప్రధాన ఖనిజాల లీజులను కేవలం వేలం ద్వారా మాత్రమే కేటాయించాలని ఆదేశిస్తూ భారత ప్రభుత్వం 2015లో ఎమ్ ఎమ్ డి ఆర్ చట్టాన్ని సవరించింది. దీనికి అనుగుణంగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా జి.ఓ.ఎం.ఎస్.నెం.26, తేది.31.03.2022 ద్వారా, ముడి రాయి, రోడ్డు మెటల్, భవన నిర్మాణ రాయి, డోలమైట్ మొదలైన చిన్న ఖనిజాల క్వారీ లీజులను వేలం ఆధారంగా మంజూరు చేయడాన్ని తప్పనిసరి చేస్తూ తెలంగాణ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్, 1966ను సవరించింది. అని వివరించారు. రెవెన్యూఆదాయం తెచ్చిపెట్టే వనరులపై



నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కట్టుదిట్టంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సున్నపురాయి, మాంగనీస్, ఇనుప ఖనిజం, లిథియం వంటి ప్రధాన ఖనిజాల లీజుల కేటాయింపును మరింత పారదర్శకంగా మార్చేందుకు ప్రభుత్వం కేవలం ఈ–వేలం (ఈ – ఆక్షన్ ) ద్వారా మాత్రమే కేటాయించాలని స్పష్టం చేసింది. అని వివరించారు. ఖనిజ వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి మరియు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడానికి ఈ వేలం విధానాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఖనిజ బ్లాకుల గుర్తింపు, వేలం , అవసరమైన క్లియరెన్స్‌ల పర్యవేక్షణ అంతా ఒకే డిజిటల్ పోర్టల్ ద్వారా జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏడి మైన్స్ నాగరాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ రంజిత్ కుమార్, ఆర్డీవోలు, తాసిల్దారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన.... - జిల్లాకలెక్టర్ ప్రతిమాసింగ్....



మెదక్, సెప్టెంబర్ 07(అక్షరకలం)

అర్ధ వార్షిక తనిఖీ షెడ్యూల్‌లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సోమవారం ఈవీఎం (ఈవీఎం ) గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను పర్యవేక్షించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా భారత ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో ఎన్నికల సూపరెండెంట్ గఫర్, విభాగ అధికారులు, సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

## సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి.....

- పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.....
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్...



మెదక్, సెప్టెంబర్ 07(అక్షర కలం)

సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. అందులో భూభారతి 22, ఇందిరమ్మ ఇల్లు 09, పెన్షన్లు 05, ఇతర 25 మొత్తం 61 స్వీకరించారు. అనంతరం సీఎం ప్రజావాణి, జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. అధికారులందరూ సమయ పాలన పాటించాలన్నారు.

## మాకు కాంగ్రెస్ పాలన వద్దు - బీఆర్ఎస్ పాలనే ముద్దు .. బీఆర్ఎస్ నాయకులు

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 07:

నంగునూరు మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజావాణి కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తాన్న హామీలు ఇవ్వకుండా ప్రజలు మోసం చేస్తుందంటు ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ స్ నంగునూరు మండలం అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ మరియు మాజీ జెడ్పి వైస్ చైర్పర్సన్ రాగుల సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, రైతులను, ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయిందని ఆరోపించారు. కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, రైతుబంధు, దళితబంధు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు ప్రజలకు అండగా నిలిచాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మబోరని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాకు కాంగ్రెస్ పాలన వద్దు, కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పాలనే ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, సర్పంచులు, మాజీఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## మెగా ప్లాంటేషన్, ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన.....

కొల్చారం, సెప్టెంబర్ 07(అక్షర కలం)

తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించేందుకు అందిస్తున్న రాయితీలు, ఆయిల్‌పామ్ సాగు ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ వారంలో జిల్లాలోని వివిధ మండలాల్లో మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తుండగా, అందులో భాగంగా కొల్చారం మండలంలో ఇప్పటివరకు 31 ఎకరాల విస్తీర్ణంలో మెగా ప్లాంటేషన్ ద్వారా ఆయిల్‌పామ్ మొక్కలు నాటడం జరిగింది. రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి చూపుతూ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఎస్ఓ ప్రతాప్ సింగ్,కొల్చారం ఎమ్మార్వో శ్రీనివాస్ ఆచారి , ఏవో శ్వేత కుమారి , మేనేజర్ కృష్ణ రావు , తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు , ఉప సర్పంచ్ అరె రవీందర్ , గ్రామ కార్యదర్శి ప్రశాంత్ , అసిస్టెంట్ మేనేజర్ సూర్య, ఫీల్డ్ ఆఫీసర్ మణి ప్రకాష్ మరియు ప్రణీత్ , రైతులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా డిహెచ్ఎస్ఓ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు విధానం, పంట ద్వారా వచ్చే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, డ్రిప్ పరికరాలపై రాయితీలను రైతులకు వివరించారు. ప్రభుత్వం మొక్కలకు, డ్రిప్ పరికరాలకు 90 శాతం వరకు రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్కలు నాటే రైతులకు మొదటి సంవత్సరంలో రూ.11,001/- రాయితీతో పాటు, తదుపరి సంవత్సరాల్లో నిర్వహణకు రూ.4,200/- చొప్పున రాయితీ అందిస్తూ, మొత్తంగా రూ.16,800/- రాయితీ సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలపై రాయితీ కల్పించడం జరుగుతుందని వివరించారు. ఆయిల్‌పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల తరువాత ఎకరానికి 10--12 టన్నుల వరకు దిగుబడి పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్‌పామ్ గెల ధర సుమారు రూ.24,025/- ఉండటంతో, ఎకరానికి సంవత్సరానికి సుమారు రూ.2,05,000/- వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని, ఇతర ఖర్చులు పోను రైతుకు సుమారు రూ.1,50,000/- వరకు నికర ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతు అడకులపల్లి దుర్గారాణి పొలంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటడం జరిగింది. రైతు ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి వ్యక్తం చేశారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా మంచి ఆదాయం లభించే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని రైతులు ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయిల్‌పామ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ లో మహిళల ఎమ్మెల్యేలకు రక్షణ ఎక్కడ....?

- ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా....?
- కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా...?

కొల్చారం, సెప్టెంబర్ 07(అక్షర కలం)

అసెంబ్లీ ప్రాంగణంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జరిగిన అవమానానికి నేడు కొల్చారం మండల కేంద్రంలో సోమవారం ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రహదారి నిర్బంధించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఒక మహిళ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా అవమానించిన కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే పట్ల దురుసుగా ప్రవర్తించిన వాళ్ళని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల ఓమానపరంగా తిరుపతి లాగిన మహిళ ఎమ్మెల్యే ని చూడకుండా దుర్మార్గంగా ప్రవర్తిస్తారా అంటూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కొల్చారం మండల కేంద్రమైన ప్రధాన రహదారి మెదక్– హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. కాంగ్రెస్ పార్టీ వెంటనే గద్దె దిగి పోవాలని రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. స్థానిక కొల్చారం ఎస్సై ధర్నా నిర్వహిస్తున్న నాయకులను నచ్చచెప్పి అక్కడి నుంచి పంపించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మళ్లీ కొల్చారం పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తూ నినాదాలు చేశారు. ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్త, కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ అరిగి రమేష్ కుమార్, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, చిన్న ఘనాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ పి రాజు గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు రంగంపేట విజయ్, యోహాన్, స్వామి , వినోద్ నాయక్, మొత్కు నిర్మల మల్లేశం, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ కరెంటు రాజా గౌడ్ అప్పాజీపల్లి ధనరాజ్, సిద్దిరాములు, దుర్గ ప్రసాద్ గౌడ్ , కోరంపల్లిగోపి, వేమారెడ్డి , అరికెల నాగయ్య , తాండ్ర వెంకటేశం , శ్రీను వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కొల్చారం మండల కేంద్రంలో మెదక్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.





## ప్రజాపాలనే కాంగ్రెస్ ధ్యేయం

ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 07:

ప్రజాపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ అన్నారు. సోమవారం చిన్నకోడూరు మండలం మెట్ పల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ మహేష్, ఇద్దరు వార్డు సభ్యులు సుమలత, రాజశేఖర్ రెడ్డిలు ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత రావ్ పార్టీలోకి వచ్చిన వారిని శాలువాతో సన్మానించారన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనతో రాష్ట్రంలోని బడుగు బలహీనవర్గాల ప్రజలు అభివృద్ధి చెందారన్నారు. ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజా పాలనను ఓర్వలేక బీఆర్ఎస్ ధర్నాల పేరిట డ్రామాలాడుతుందన్నారు. బీఆర్ఎస్కు భవిష్యత్తు కనిపించక రోడ్డు మీదికొచ్చి ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు హద్దులు దాటి మాట్లాడుతున్నారని, పద్దతి మార్చుకోకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు కన్నెర్ర చేస్తారని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సందబోయినపర్శరాం,కార్యదర్శి పంతం శ్రీనివాస్, నాయకులు రాజేష్, కోరిమి రాజు, జయంత్, ప్రశాంత్, చందు, ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి, హరీ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ కుట్టుమిషన్ పథకంలో మేర కులస్తులకు 50% రిజర్వేషన్ కల్పించాలి - మేర సంఘం డిమాండ్

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 07:

నంగునూరు మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో మేర సంఘం ఆధ్వర్యంలో మండల అధికారులకు వినతిపత్రం అందజేయడంజరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుట్టుమిషన్ పథకం లో మేర కుల వృత్తిదారులను ముందుగా గుర్తించి, 50 శాతం లబ్ధిని మేర కులస్తులకు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మేర కులం యొక్క ప్రధాన, సాంప్రదాయ వృత్తి దర్జీ వృత్తి అని, తరతరాలుగా కుట్టుమిషన్ పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని అన్నారు. కుల వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కావున ప్రభుత్వం మేర కులస్తుల త్యాగాన్ని, వృత్తి నైపుణ్యాన్ని గుర్తించి, ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, 50% రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని కోరారు. అలాగే నంగునూరు మండలంలో మేర సంఘం కోసం శాశ్వత భవన స్థలాన్ని కేటాయించాలని, సంఘం అభివృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మేర సంఘం నాయకులు అన్న రాజయ్య, కీర్తి ప్రవీణ్ కుమార్, కీర్తి శ్రీధర్, గూడూరి బేగిరావు, కీర్తి కనకయ్య, గూడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955




# సామాజిక వెనకబాటు విద్యార్థులకు చదువును దూరం చేసేందుకే రియంబర్స్మెంట్ బకాయిలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : జక్కుల రాజేష్ అధ్యక్షతన బీసీ , ఎస్సి , ఎస్టి – జేఏసీ డ డి ఎస్ పి ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఖమ్మం కలెక్టరేట్ నందు ధర్నా నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ సామా జిక వెనకబడిన విద్యార్థులకు భారత రాజ్యాంగం ఉచితంగా విద్యను అందించాలని చెబుతుంది కానీ ఈ అగ్రకులాపాలకు విద్యను వ్యాపారం చేసి కార్పొరేట్ చేతుల్లో పెట్టారు . దానివల్ల వెనుకబడిన వర్గాలకు విద్యా దూరమైపోయినది . న్యాయస్థానాలను ఆశ్రయించగా ప్రభుత్వాలు నామమాత్రపు ప్రవేట్ కళాశాలలకు రియంబర్స్మెంట్ ఇస్తూ నామమాత్రంగా ఆదుకోవడం జరిగినది . కానీ గత ఐదు సంవత్సరాలుగా ఆ సాయం కూడా అందకుండా ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుంది . దీనివల్ల విద్యార్థులు పై చదువులకు వెళ్లలేక కూలీలుగా మారుతున్నారు . ఇది ప్రభుత్వం ఈ వర్గాలను ఉన్నత స్థితిలోకి వెళ్లకుండా అడ్డుకుంటుందని రుజువు అవుతుంది . అందుకే బీసీ ఎస్సీ ఎస్టీ



జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టడం జరిగినది . మా పోరాటాల ఫలితంగా నామమాత్రపు ఫీజును రిలీజ్ చేశారు మూర్తి బకాయిని కూడా విడుదల చేయాలని లేనియెడల అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరిస్తున్నాము.. ఇది మా ప్రాథమిక హక్కు మా హక్కును కాల రాస్తే రాజ్యాన్ని కూల్చివేస్తామని అన్నారు . జేఏసీ జిల్లా కన్వీనర్ కేతవరపు కృష్ణారావు మాట్లాడుతూ 30 లక్షల బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 14 వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉండటం సిగ్గుచేటు.. మా విద్యార్థులను చదువుకు దూరం చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఇకనైనా మీ ఈర్ష్యబుద్ధిని మానుకొని రాజ్యాంగబద్ధంగా మాకు ఉండే హక్కులను కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు . ఈ ధర్నా ప్రభుత్వానికి హెచ్చరికగా తీసుకోవాలని . లేనియెడల ఈ రాష్ట్ర ప్రభుత్వం భయంకరమైన ఉద్యమాన్ని రుచి చూడాల్సి ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ములకలపల్లి సంగమేశ్వర రావు , ఇనుప అనిల్ మహారాజ్ , గోపే వినయ్ , శివరాత్రి కృష్ణ , డీఎస్పీ నాయకులు శివన్ మహారాజ్ , వట్టే ఉదయ్ , కే రామకృష్ణ , ఎల్ సాయి , ఏ నాగేశ్వరరావు తదిరులు పాల్గొన్నారు .

# మూగజీవాలపై క్రూరత్వాన్ని అరికట్టాలి... డీఎస్పీకి బీజేపీ ప్రతినిధుల వినతి.

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ఎద్దులు, ఆవులతో ఇసుక బండ్లు లాగిస్తూ అధిక బరువులు మోయించడం, విశ్రాంతి లేకుండా పదేపదే తిప్పడం, అలసిపోయిన మూగజీవాలను కొట్టడం వంటి చర్యలను అరికట్టాలని కోరుతూ బీజేపీ భద్రాచలం బృందం భద్రాచలం డీఎస్పీ, ఎస్‌డీపీఓ ఎం. అరుణ్ కుమార్ ని కలిసి వినతిపత్రం అందజేసింది. గోదావరి ఇసుక




ర్యాంపుల నుంచి భద్రాచలం పట్టణం వైపు ఎద్దుల బండ్ల ద్వారా ఇసుక తరలిస్తున్న సమయంలో మూగజీవాలపై జరుగుతున్న క్రూరత్వంపై తక్షణమే విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ బృందం కోరింది. పశువులతో పని చేయించడం సంప్రదాయంలో భాగమే అయినప్పటికీ, అధిక బరువులు మోయిస్తూ, విశ్రాంతి లేకుండా నడిపిస్తూ, కొట్టడం మాత్రం క్రూరత్వమే అని పేర్కొన్నారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న వ్యక్తులు, పశువులపై జరుగుతున్న దోపిడీపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి పవిత్ర క్షేత్రమని, గోమాతను గౌరవించే మన సంస్కృతిలో మూగజీవాలపై క్రూరత్వానికి తావులేకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ భద్రాచలం బృందం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్, బీజేపీ నాయకులు కుంజా ధర్మా, నిడదవోలు నాగబాబు, ముత్యాల చంద్రశేఖర్, గంగులకుర్తి రామాచారిలి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 రోజులప్రజాపాలన విజయ వంతం.

**అక్షర కలం / భద్రాచలం**

ఈ సందర్భంగా ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కవ్వం పల్లి సత్యనారాయణ పిలుపు మేరకు, ఎస్సీ సెల్ భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా చైర్మన్ గద్దల రమేష్ నాయకత్వం లో సోమవారం ఉదయం 11 గంటలకు ఎస్సీ సెల్ భద్రాచలం మండల కమిటీ అధ్యక్షులు తోకల ప్రసాద్ అధ్యక్షతన పాలాభిషేకం కార్యక్రమం జరిగింది.ధీనికి చీఫ్ గెస్ట్ గా జిల్లా వైస్ చైర్మన్ పడిసిరి శ్రీనివాసరావు పాల్గోని మాట్లాడుతు ఉచిత బస్సు ప్రాయణం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 2000 బస్సులు కొనుగోలు చేసిమహిళలకుఇచ్చారూ.6గ్యారెంటీ లు అమల్,చరిత్రాత్మకం అని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాని చేసే దాక సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీకి మద్దతు ఉంటుంధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీను, జిల్లా కార్యదర్శిలు శెట్టి జయమ్మ, కొత్త శ్రీనివాస్,లక్ష్మి, మండల ఎస్సీ సెల్ నాయకులు మొరంపల్లి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కుర్రాజుల నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి దళిత సంఘ నాయకులు గురజాల వెంకటేశ్వర్లు, నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు .

# స్క్రాప్‌కు అమ్మినా పన్ను బకాయి తప్పదు

## స్క్రాప్‌కు ముందు ఆర్టీఏకు సమాచారం ఇవ్వాలి: మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక

**అక్షర కలం/ మహబూబాబాద్ ప్రతినిధి:**

మహబూబాబాద్: వాహనాలను స్క్రాప్ (తుక్కు) కింద విక్రయించే యజమానులు రవాణా శాఖ నిబంధనలు పాటించాలని మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ సూచించారు. ముఖ్యంగా బస్సులు, లారీలు, ఇతర వాణిజ్య వాహనాలను స్క్రాప్‌కు విక్రయించే ముందు ఆర్టీఏ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలో పన్ను బకాయిలున్న వాహనాల యజమానులకు ఆర్టీఏ అధికారులు నోటీసులు జారీ చేస్తున్న నేపథ్యంలో కొందరు యజమానులు తమ వాహనాలను ఇప్పటికే తుక్కుగా విక్రయించామని చెబుతున్నారని తెలిపారు. అయితే వాహనాన్ని స్క్రాప్‌కు అమ్మినంత మాత్రాన దానిపై ఉన్న పన్ను బకాయి రద్దు కాదని స్పష్టం చేశారు. పన్నులు చెల్లించకుండా



వాహనాన్ని స్క్రాప్‌కు విక్రయిస్తే, ఆ బకాయి యజమాని పేరుపై కొనసాగుతుందని చెప్పారు. బకాయిలు సకాలంలో చెల్లించకపోతే పెనాల్టీలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల వాహనాన్ని స్క్రాప్‌కు విక్రయించే ముందే పన్ను బకాయిలను నిబంధనల ప్రకారం చెల్లించి, ఆర్టీఏ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. పన్నులు చెల్లించని వాహన యజమానులు మీసేవ కేంద్రాలు, ఆన్‌లైన్ సెంటర్లు లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో పన్నులు చెల్లించుకోవచ్చని తెలిపారు. అనవసరమైన పెనాల్టీలకు గురికాకుండా పన్నులను సకాలంలో చెల్లించాలని కోరారు. మోటార్ వెహికల్స్ యాక్ట్--1988లోని సెక్షన్ 55 ప్రకారం నిబంధనలకు అనుగుణంగా లేని వాహనాల రిజిస్ట్రేషన్‌పై రద్దు వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. వాహన యజమానులు రవాణా శాఖ నిబంధనలు పాటిస్తూ పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

# గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి కదలికలు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీతంపేట, గరీబ్ పేట, అబ్బుగూడెంలలో ప్రతిపాదిత భూముల పరిశీలన

## ఏఏఐ అధికారులతో కలిసి అటవీ ప్రాంతాల్లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

## బురదలో నడుస్తూ.. గుట్టలు ఎక్కుతూ అనువైన ప్రాంతాల పరిశీలన

## దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న విమానయాన కల సాకారం దిశగా కీలక అడుగు

**అక్షర కలం/ ఉమ్మడి ఖమ్మం బ్యూరో :**

కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి స్థల ఎంపిక ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. గతంలో పరిశీలించిన రెండు ప్రాంతాలు సాంకేతిక కారణాలతో అనుకూలం కాదని తేలడంతో.. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రతిపాదించిన ఆరు ప్రత్యామ్నాయ ప్రాంతాలపై



కేంద్ర సాంకేతిక బృందం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) అధికారులు సోమవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ప్రత్యేక చొరవతో అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. బురద డొంకల మీదుగా కాలినడకన వెళ్లి, కొండ ప్రాంతాల్లో తిరుగుతూ అటవీ ప్రాంతాల్లోకి ముందుకుసాగారు. ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, రన్‌వే నిర్మాణానికి ఉన్న అవకాశాలు, విమానాల రాకపోకలకు అనువుగా ఉంటాయా? తదితర అంశాలను అధికారులు అంచనా వేశారు.

**సాంకేతిక అంశాలపై అంచనా..**

ప్రతిపాదిత ప్రాంతాల్లో విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌కు అనువైన పరిస్థితులు, భౌగోళిక స్వరూపం, వాతావరణ పరిస్థితులు, రన్‌వే నిర్మాణానికి అవసరమైన సాంకేతిక అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తోంది. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం సాంకేతిక నివేదికను రూపొందించనుంది. ఆ నివేదిక ఆధారంగా విమానాశ్రయానికి అనువైన ప్రాంతాన్ని ఖరారు చేసే అవకాశం ఉంది.

**దశాబ్దాల కలకు రెక్కలు**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులతో పాటు.. జిల్లాలోని పారిశ్రామిక, పర్యాటక, రవాణా రంగాల అభివృద్ధికి విమానాశ్రయం కీలకం కానుంది. దశాబ్దాల కాలంగా ఈ ప్రాంత ప్రజలకు అందని విమానయాన సదుపాయం ఇప్పుడు సాకారం అయ్యే దిశగా అడుగులు పడుతున్నాయి.

**నేడు.. దుమ్ముగూడెం, పాల్వంచ మండలాల్లో పరిశీలన**

కేంద్ర బృందం మంగళవారం దుమ్ముగూడెం, పాల్వంచ మండలాల్లో ప్రతిపాదిత స్థలాలను పరిశీలించనుంది. అన్ని ప్రాంతాల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిన అనంతరం విమానాశ్రయానికి అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటుపై ఆశలు మరింత బలపడ్డాయి.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి కలెక్టర్ స్నేహ శబరీష్ .



**. అక్షర కలం/ మహబూబాబాద్ ప్రతినిధి:**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు.లిఅదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇంచార్జీ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ పురుషోత్తం, డిఆర్ఓ నాగలక్ష్మి, న్యాయ సేవ సంస్థ ప్రతినిధి ఆనంద్ కుమార్, అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబంధిత విభాగానికి సిఫారసు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రక్రియలో ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.ప్రజావాణికి వచ్చే అర్జీదారులు తమ దరఖాస్తును స్పష్టమైన అక్షరాలతో రాయాలి. వినతిపత్రంలో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని,సమస్యకు సంబంధించిన అవసరమైన ధృవీకరణ పత్రాలు (ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం మొదలైనవి) నకళ్లను (శవతీశీఞ) అర్జీకి జత చేయాలని ప్రజావాణి నిర్వహించే రోజున (ప్రతి సోమవారం) ఉదయం 10:30 గంటల లోపు పేరు నమోదు చేసుకోవాలన్నారు,టోకెన్ ప్రాతిపదికన మాత్రమే అధికారులను కలవాల్సి ఉంటుంది. కావున ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించి, సహకరించాలి.

# ఈనెల 16 17 తేదీలలో మండల స్థాయి క్రీడా పోటీలు. -------- ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి మాచర్ల ఉమాశంకర్.



**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

ఇల్లందు పాఠశాలలకు సంబంధించిన మండల స్థాయి క్రీడా పోటీలకు సంబంధించి సన్నాహక సమావేశం సోమవారం ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం లో నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని పి.డి లు పీఈటీ లతో ఎం ఇ వొ సమావేశం అయ్యారు. ఈ నెల 16, 17 తేదీల్లో మండల స్థాయి క్రీడలు నిర్వహించాలని తీర్మానం చేయటం జరిగిందని ఎంఈఓ తెలియజేశారు. ఈ సంవత్సరం మండల స్థాయిక్రీడల నిర్వహణకు కన్వీనర్ గా జెబిఎస్ ప్రధానోపాధ్యాయులు ముత్యాల రాజేంద్రప్రసాద్ ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. సెక్రటరీగా ఏం నరసింహారావును ఎన్నుకోవడం జరిగిందని అయన తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో ఉమా శంకర్ తో పాటు పి.డి లు బి . రాంబాబు, కే.రాంబాబు, ఏ.రాంబాబు,ఎం.నరసింహారావు, టి.వీరాంజి, బి.స్వర్ణ కుమారి,ఆర్ .రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మొక్కల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 20, 21, 24వ వార్డులలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇల్లందు మున్సిపల్ ఛైర్పర్సన్ దొడ్డకిరణ్మిత్ర డానియేలు ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఈ కార్యక్రమాన్ని ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ప్రారంభించి ప్రజలకు మొక్కలను అందజేసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు. పచ్చదనాన్ని



పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఇంటి పరిసరాలలో మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా కుటుంబం ఆరోగ్యవంతంగా ఉంటుందని తద్వారా సమాజం ఆరోగ్యంవంత మైన సమాజంగా ఏర్పడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం 20వ వార్డు కౌన్సిలర్ ఎండి జాఫర్, 21వ వార్డు కౌన్సిలర్ నీలపు రమేష్, 24వ వార్డు కౌన్సిలర్ సిహెచ్.శృతి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మున్సిపల్ ఏ ఇ నవీన్ సమక్షంలో వార్డుల ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు నాయకులు, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొని మొక్కల పెంపకానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.




# విద్యాసంస్థలను తరచు సందర్శిస్తూ పర్యవేక్షించాలి.




**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జిల్లాలోని గురుకులాలు, వసతి గృహాలను, పాఠశాలలను సంబంధిత ప్రత్యేక అధికారులు తరచు సందర్శిస్తూ, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ఏ చిన్న సమస్య రాకుండా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రైవేట్ ఇంటర్నెట్ వాడకుండా అన్ని ప్రభుత్వ విభాగాల్లో టీ ఫైబర్లోకి మారాలని ఆదేశించారు. సెన్సస్ హ్యాండ్ బుక్ తయారీకి అన్ని గ్రామాల పరిధిలో నిర్దేశిత సమాచారాన్ని సేకరించి అందజేయాలన్నారు. వినాయక చవితి నేపథ్యంలో మండపాల వద్ద, నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు

**ప్రజల సమస్యలను ఓపికగా విన్న జిల్లా ఎస్పీ డి.జానకి**



**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 7, అక్షర కలం:**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, వేధింపులు, మోసాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను అందజేశారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను ఎస్పీ ఓపికగా విని, సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ నేరుగా మాట్లాడారు. ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయకుండా, ప్రతి దరఖాస్తుపై బాధ్యతాయుతంగా స్పందించాలని సూచించారు. బాధితులకు అండగా పోలీసుశాఖ ప్రజలకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్పీ డి.జానకి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందుతున్న ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి, అర్హత మేరకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు, సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

# దుర్భాషలాడిన ఎక్లాస్పూర్ గ్రామ బిఎల్ఓ,పై ప్రజావాణిలో దరఖాస్తు :

**నారాయణపేట, సెప్టెంబర్,07, (అక్షర కలం)**

మరికల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కురుమయ్య, ఎక్లాస్పూర్ గ్రామ బిఎల్ఓ విధులు నిర్వహించిన కురుమయ్య, శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో కొత్తగా ఓటర్లను జాబితాలో చేర్చాలంటే ఏ ధ్రువపత్రాలు అవసరం అని సామాన్య ప్రజలు కోరగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డు బోనఫైడ్ అవసరమని తెలపడం జరిగిందని అన్నారు. అదే సందర్భంలో గ్రామ సర్పంచ్ అయినా హనుమంత్ రెడ్డి జోక్యం కలిగించుకుని ఒకవేళ చదువు లేని వారు ఉంటే ఏ ఏ ధ్రోపత్రాలు సమర్పించాలి అని వివరణ త్వరగా దానికి మళ్లీ బోనఫైడ్ ఆధార్ కార్డు కచ్చితంగా కావలెను అని అనడం, అట్టి విషయంపై




గ్రామస్తులను మాదాసి మల్లేష్ ఆయనను వివరణ కోరగా నువ్వు ఎవరయ్యా, కులవడు, అని అన్ పార్లమెంట్ భాష వాడి మాట్లాడినట్లు ఆయన మరికల్ మండలంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ విషయమై మరికల్ మండల తహసీల్దార్ కు వినతి పత్రం ద్వారా ఆయన పై లికిత పూర్వక దరఖాస్తు ద్వారా ఆరోపించారు. ఇట్టి విషయమై ఎంఆర్ఓ తక్షణమే అలాంటి ఉద్యోగి పై చట్టపరమైన చర్యలు తీసుకుని ఇలాంటి వి గ్రామంలో మరొకసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షాన ఉన్నతాధికారాలు దృష్టికి తీసుకువెళ్తానని ఆయన సూచించారు.

# ప్రజావాణి ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**ప్రజావాణికి మొత్తం 34 దరఖాస్తులు.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**



ప్రజావాణికి వచ్చే ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ వారం మొత్తం 34 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. జిల్లా స్థాయి ప్రజావాణిలో 98, మండల స్థాయి ప్రజావాణికి వచ్చిన 247 ఆర్జీలు పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటిని ఆయా శాఖల అధికారులు సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రజావాణికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని, చీఫ్ సెక్రటరీ స్థాయిలో కూడా రివ్యూ చేస్తుండడంతో అలసత్వం వహించడం సరికాదన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని, ఎస్ఈ, డిఈ, ఏడిఈ, ఏఈ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలన్నారు. పలు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయంతో రైతులు ఇబ్బందులు పడుతున్న ఘటనలు ఇటీవల ఎక్కువగా చోటు చేసుకోవడంతో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మంజుల, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులను అణచివేయడం దుర్మార్గం

**బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి హాజరుకాకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆరోపించారు. అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సహా పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టు చేసి నిర్బంధించడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం.. ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి మాట్లాడే హక్కు ఉందని, ఎమ్మెల్యేల అరెస్టులతో ప్రజా సమస్యలపై ప్రశ్నించే స్వరాలను అణచివేయలేరని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని తెలిపారు.కార్యక్రమంలో టిటిదొడ్డి మాజీ సర్పంచ్ శివకుమార్, కౌన్సిలర్ డాక్టర్ కృష్ణ, కో-ఆప్షన్ సభ్యుడు మౌలా, అంజిబాబు, లెనిన్, సంకాపురం వెంకట్రాములు, చిన్న రంగుల అన్న, తెలుగు వెంకటేష్, రంగస్వామి, రామాంజనేయులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠశాల కిట్లు పంపిణీ

**బండ్ల జ్యోతి చేతుల మీదుగా దుస్తులు, షూలు, పుస్తకాల అందజేత**



**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పాఠశాల కిట్లు, దుస్తులు, షూలు, పుస్తకాలను ధరూర్ మండలం బూరెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయుడు, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ము.. ప్రజల హక్కు.. రికార్డులు బయటకు రావాలి

**ప్రభుత్వ భూముల నుంచి మైనింగ్ వరకు ఆర్టీఐల ద్వారా ప్రశ్నించిన బీసీ పొలిటికల్ జేఏసీ**



అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి:నాగర్ కర్నూల్ జిల్లాకు సంబంధించిన కీలక ప్రజా ప్రయోజన అంశాలపై బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ శాఖలకు సమాచార హక్కు చట్టం-2005 కింద ఆర్టీఐ దరఖాస్తులు సమర్పించామని జిల్లా జనరల్ సెక్రటరీ, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీవిద్య గౌడ్ సీతారాల సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు, మైనింగ్, రోడ్లు, డ్రైనేజీలు, సంక్షేమ పథకాల వరకు పారదర్శకత కోసమే ఆర్టీఐలు వేసినట్లు తెలిపారు.

# ప్రజావాణి.. 17 ఫిర్యాదుల స్వీకరణ

**బాధితులతో నేరుగా మాట్లాడిన ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**గద్వాల టౌన్ అక్షరకలం:**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ 17 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ.. సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా ఫిర్యాదుల పరిష్కారాన్ని పర్యవేక్షిస్తామని తెలిపారు.సోమవారం అందిన ఫిర్యాదుల్లో భర్త వేధింపులు 1, గొడవలు 2, భూ వివాదాలు 2, కుటుంబ వివాదాలు 2, స్థలం ఆక్రమణ 1, ఇంటి నిర్మాణానికి అడ్డుపడుతున్నారనే ఫిర్యాదు 1, సీడు పత్తి విత్తనాల డబ్బులు చెల్లించడంలేదనే ఫిర్యాదులు 3, ఇతర సమస్యలు 5 ఉన్నాయిఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "ప్రజల నమ్మకమే పోలీస్ శాఖకు అత్యంత ముఖ్యం. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిష్కరిస్తాం. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యం" అని తెలిపారు.ప్రజలు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మంగళవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# 'గ్యాంగ్' గర్జనకు బ్రేకులు ఎప్పుడు...?

**గంజాయి.. డ్రగ్స్.. రాష్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం మోపాలి...**

**శివ మృతి ఘటనపై సమగ్ర విచారణ జరపాలి..**

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం అందజేసిన మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ....**

**అక్షర కలం/ పినపాక..**

మణుగూరు పట్టణంలో కొంతకాలంగా యువకులు గ్యాంగు లుగా సంచరిస్తున్నారనే ఆరోపణ లు,గంజాయి మాదక ద్రవ్యాల వినియోగంపై వస్తున్న ఫిర్యాదులు, రాష్ డ్రైవింగ్‌తో మహిళలు, విద్యార్థి నులు ఇబ్బంది లు ఎదుర్కొంటు న్నారనే ఆందోళనల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు.



ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల మణుగూరులో యువకుడు శివ మృతి చెందిన ఘటన ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధిం చిన పూర్తి వాస్తవాలను వెలికితీ సేందుకు సమగ్ర దర్యాప్తు చేపట్టి, ఎవరైనా బాధ్యులుగా తేలితే చట్టప్ర కారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



**కాలేజీలు వదిలే వేళ.. రోడ్లపై 'రేస్'లా..!**

ముఖ్యంగా సాయంత్రం 4 గంటల సమయంలో కాలేజీలు వదిలే వేళ, కొంతమంది యువకులు ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, నలుగురు కలిసి ప్రయాణిస్తూ రాష్ డ్రైవింగ్ చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నా యని దుర్గ తెలిపారు.దీంతో మహిళలు,విద్యార్థినులు రోడ్లపై ప్రయాణించేందుకు భయపడే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.టూ వీలర్ చలాన్లపై చూపుతున్న శ్రద్ధలో కొంతైనా గంజాయి, డ్రగ్స్, గ్యాంగ్ కార్యకలా పాలు, రాష్ డ్రైవింగ్,మహిళల భద్రతపై చూపాలి" అని ఆమె పోలీసు అధికారులను కోరారు.

**యాంటీ డ్రగ్' టీమ్‌లు రంగంలోకి రావాలి..**

గంజాయి,ఇతర మాదకద్రవ్యాల అక్రమ వినియోగం,సరఫరాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అవసర మైతే ప్రత్యేక యాంటీ-డ్రగ్ పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని దుర్గ డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్యాంగులుగా తిరుగుతున్న యువకుల కార్యకలాపాలపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక పోలీసు టీమ్‌లను ఏర్పాటు చేసి, కాలేజీలు,విద్యార్థిను లు,మహిళలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో సాయంత్రం వేళల్లో పోలీసు గస్తీని పెంచాలని కోరారు.

**పోలీసు పోస్టింగులపైనా సమీక్ష అవసరం..**

ఒకే ప్రాంతంలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది పోస్టింగులను నిబంధనల ప్రకారం ఉన్నతాధికారులు సమీక్షిం చాలని ఆమె సూచించారు.పోలీసు వ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. మణుగూరులో 'గ్యాంగ్' అనే సంస్కృతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలి. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి భయం లేకుండా రోడ్లపై తిరిగే పరిస్థితి కల్పించాలి.ప్రజల భద్రత విషయంలో ఇకపై నిర్లక్ష్యానికి తావుండకూడదు. గంజాయి,డ్రగ్స్, రాష్ డ్రైవింగ్,అ సాంఘిక కార్యకలా పాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలి"అని పాల్వంచ దుర్గ స్పష్టం చేశారు.

# జోగిపేటలో ఆర్.డి.ఓ కార్యాలయానికి భూమి పూజ

**అక్షర కలం,శఆందోలు ప్రతినిధి:**



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం జోగిపేట మున్సిపల్ పరిధిలోని, తహసీల్దార్ కార్యాలయ వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో నూతనంగా నిర్మించనున్న ఆర్.డి.ఓ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)తో కలిసి సంబంధిత అధికారులు భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ అధికారులు మాట్లాడుతూ రూ.3 కోట్ల 83 లక్షల వ్యయంతో బహుళ అంతస్తు విధానంలో ఆర్.డి.ఓ కార్యాలయం, రెసిడెన్షియల్ క్వార్టర్స్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, తహసిల్దార్ మధుకర్ రెడ్డి, కౌన్సిలర్లు కోషికే రాజశేఖర్, మర్రి అరుణకుమారి, హరికృష్ణ గౌడ్, ప్రదీప్ గౌడ్, నాగరాజు, అల్లే శ్రీకాంత్, కో-ఆప్షన్ మెంబర్ డేవిడ్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు పడిగే సత్యం, ఆర్ అండ్ బి డీఈ రవీందర్, అందోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు పట్లోళ్ల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు బేగరి అనిల్ మోదీని రాజు తదితరులు పాల్గొన్నారు.




# యూరియా యాప్‌తో రైతుల తిప్పలు..సెకన్లలో స్లాట్ బుకింగ్ క్లోజ్

కరీంనగర్, సెప్టెంబర్07 ( అక్షర కలం ):

కరీంనగర్ జిల్లాలో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెయిటింగ్ యూరియా యాప్‌లో స్లాట్ ఓపెన్ అయిన రెండు, మూడు సెకన్లలోనే బుకింగ్ పూర్తవుతోందని రైతులు వాపోతున్నారు. ఉదయం నుంచి యాప్‌లో ప్రయత్నిస్తున్నా స్లాట్ దొరకడం లేదంటున్నారు. సర్వర్ సమస్యలు, ఆలస్యంగా వచ్చే ఓటీపీలతో ఇక్కట్లు పడుతున్నామని తెలిపారు. యాప్ విధానాన్ని రద్దు చేసి ప్రత్యామ్నాయ మార్గంలో యూరియా అందించాలని రైతులు కోరుతున్నారు



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి.. కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, సెప్టెంబర్07 ( అక్షర కలం ) :

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి , డీఆర్వో స్వామి, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి 197 అర్జీలు స్వీకరించారు. మొత్తం అర్జీలు రాగా.. అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 68, కరీంనగర్ నగరపాలక కు29 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని.. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు లాగిన్ లో అప్ డేట్ చేయించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై సీఎం వైఖరి శోచనీయం



జమ్మికుంట, సెప్టెంబర్07 ( అక్షర కలం) :

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జమ్మికుంట మండలంలోని పలు పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని 53 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, ఆరు డీఏలు విడుదల చేసి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని కోరారు. సభ్యత్వ కార్యక్రమంలో ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## సిరిసేడు జెడ్పీహెచ్‌ఎస్‌లో మండల స్థాయి క్రీడా పోటీలు



ఇల్లందకుంట,సెప్టెంబర్07 ( అక్షర కలం ):

ఇల్లందకుంట మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు ఈ నెల 10, 11 తేదీల్లో సిరిసేడు జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ, ఎస్జీఎఫ్ అధ్యక్షుడు కె. రాములు తెలిపారు. 10న బాలికలకు, 11న బాలురకు అండర్-14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. క్రీడాకారులు వయోపరిమితి, బరువు నిబంధనలు పాటించాలని సూచించారు. వివరాలకు ఎస్జీఎఫ్ కార్యదర్శి బి. సత్యనారాయణ 9440458494ను సంప్రదించాలన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులపై సర్కారు నిర్లక్ష్యం తగదు



రాయికల్ సెప్టెంబర్ 7(అక్షర కలం):

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సులోచన డిమాండ్ చేశారు. సోమవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ కార్మికులకు ప్రతినెలా బిల్లులు సకాలంలో చెల్లించాలని కోరారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా అందించే కోడిగుడ్లను ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వంటకు అవసరమైన గ్యాస్‌కు ప్రభుత్వం సబ్సిడీ అందించాలని కోరారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ అనంతరం బెనిఫిట్స్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. తక్కువ వేతనాలతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో కమిటీ సభ్యులు,గుండ శంకరమ్మ,దంతుల లక్ష్మీ,నీల,గంగ రాజమ్మ,కమల,లావణ్య, రాజేశ్వరి,గంగమని పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణతో ఉపాధి బాట..19 మంది యువతుల ఎంపిక

రాయికల్ సెప్టెంబర్ 7(అక్షర కలం): పట్టణంలోని చిన్నజీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జీఎంఆర్,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హోమ్ ఎయిడ్ హెల్త్ కోర్సులో శిక్షణ పొందుతున్న 19 మంది నిరుద్యోగ యువతులను వరంగల్‌లోని ప్రతిమ క్యాన్సర్ ఆసుపత్రిలో ఉద్యోగ శిక్షణకు ఎంపిక చేసినట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి తెలిపారు. ఎంపికైన వారికి 45 రోజుల పాటు ఆసుపత్రిలో ఉద్యోగ శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రఘుపతి తెలిపారు.




## పురాతన ఆలయాల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం..

గోదావరి పుష్కరాలను అద్భుతంగా నిర్వహిస్తాం..

ధర్మపురి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో పుష్కరాలకు అభివృద్ధి పనులు..

ఉగ్ర నరసింహ స్వామి పునర్ నిర్మాణం లో పాల్గొనడం అదృష్టం..

ఉపముఖ్యమంత్రి విక్రమార్క..

జగిత్యాల / ధర్మపురి సెప్టెంబర్ 7 (అక్షర కలం)

రాష్ట్రంలోని పురాతన ఆలయాల సంరక్షణకు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఉగ్ర నరసింహ స్వామి పునర్ నిర్మాణ పనులకు సోమవారం తెల్లవారుజామున రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు లతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు మంత్రులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముందుగా ఉగ్ర నరసింహ స్వామి ఆలయంలో ఉపముఖ్యమంత్రి తో పాటు మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడిన తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నామని అన్నారు. 2027లో నిర్వహించే గోదావరి పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా బాసర నుండి భద్రాచలం వరకు ఉన్న ప్రముఖ ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు పుష్కరాలకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పుష్కరాల పనులు నిర్వహించడానికి బడ్జెట్లో వెయ్యి కోట్లు కేటాయించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, కోటిలింగాల క్షేత్రాల అభివృద్ధికి రూ. 200కోట్లు కేటాయించినట్లు భట్టి తెలిపారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి పునర్ నిర్మాణ పనుల ప్రారంభానికి రావడం అదృష్టంగా ఉందని ఉపముఖ్యమంత్రి అన్నారు. అద్భుత కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు భట్టి విక్రమార్క అన్నారు. వచ్చే పుష్కరాలు నాటికి ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని భట్టి వివరించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన..ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ. 10 కోట్ల కేటాయించగా పనుల ప్రారంభానికి ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా రూ. 2.48 కోట్లతో ఏర్పాటు చేస్తున్న నూతన సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. 2027 గోదావరి పుష్కరాలకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ధర్మపురి వద్ద గోదావరిలో పుష్కర ఘాట్ల నిర్మాణానికి రూ. 22. 16 కోట్లతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. ధర్మపురి, కోటి లింగాలలో రూ. 58.55 కోట్లతో తొమ్మిది రోడ్ల నిర్మాణ పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.

### ధర్మపురికి రూ. 80కోట్లు మంజూరు..

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మపురి నియోజకవర్గంలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు మరో 80 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు ప్రకటించారు. గోదావరి పుష్కరాలకు ఇప్పటికే ధర్మపురి నియోజకవర్గానికి 117 కోట్లు విడుదల గాక ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ. 80కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో ధర్మపురి నియోజకవర్గానికి గోదావరి పుష్కరాల నిధులు సుమారుగా 200 కోట్లకు చేరింది. లక్ష్మీ నరసింహ స్వామి దయతో



ముందుకు..రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దయతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి నియోజకవర్గాన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని మంత్రి తెలిపారు.

## స్పీకర్‌పై తాతా మధు చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలి

మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోడం రజిత

ఇల్లందకుంట, సెప్టెంబర్ 7 (అక్షర కలం):



తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఇల్లంతకుంట మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోడం రజిత తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పదవి ఏ ఒక్క పార్టీకి, వ్యక్తికి సంబంధించినది కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిని కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. తాతా మధు వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఐఆర్ పకడ్బందీగా విచారణ చేపట్టాలి.. రాష్ట్ర ఎన్నికల అధికారి



కరీంనగర్, సెప్టెంబర్ 7 (అక్షర కలం):

ఎస్ఐఆర్‌లో అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, పకడ్బందీగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నోటీసుల పంపిణీ, విచారణపై సమీక్షించారు. ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. కరీంనగర్ కలెక్టర్ చిత్ర మిశ్రా జిల్లాలో ఎస్ఐఆర్ పురోగతిని వివరించారు.

## తాతా మధుపై చర్యలు తీసుకోవాలి

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు

బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి



హుజురాబాద్, సెప్టెంబర్ 7 (అక్షర కలం):

అసెంబ్లీ సాక్షిగా స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. దళిత స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పి, మధుపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించరాదన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ - మంచిర్యాల

# వరి ధాన్యం కొనుగోలుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07: వానాకాలం 2026-27 సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కొరకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి జిల్లా గిరిజన అభివృద్ధి సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మెప్మా, డిసిఎంఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వి రాములు వానాకాలం 2026- 27 కు సంబంధించి జిల్లాలో అవసరమైన గోదాములను గుర్తించి



సిద్ధం చేయాలని, సంబంధిత ఏజెన్సీ లతో సన్నాహక సమావేశాలు నిర్వహించి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశాలలో చదునుగా ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేసేలా చూడాలని, జిల్లాలో అక్టోబర్ 1వ తేదీ నాటికి సంబంధిత ఏజెన్సీలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు సమకూర్చుకొని సిద్ధంగా ఉండాలని, అక్టోబర్ 1వ తేదీలోగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పిసిఎస్ఎపి అప్లికేషన్ లో 16 ప్రశ్నలకు రియల్ టైం ఫొటోస్ నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల రీ కన్సేషన్ త్వరితగతిన పూర్తి చేయించాలని, వానాకాలం సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆన్ లైన్ ప్రకారం ట్రక్ షీట్స్ జనరేషన్, గోనె సంచుల నిర్వహణ, లారీలకు జియో టాగింగ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో కేజీబీవీలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు

**కరీంనగర్, సెప్టెంబర్07 ( అక్షర కలం ):**

తిమ్మాపూర్ మండల కేజీబీవీలో అసిస్టెంట్ కుక్‌గా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేందుకు అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. 7వ తరగతి ఉత్తీర్ణతతో 18-45 ఏళ్ల మధ్య వయసున్న తిమ్మాపూర్ మండల మహిళలు అర్హులు. ఈ నెల 9 నుంచి 11వ తేదీ సాయంత్రం 4 గంటల్లోపు ఎంఆర్సీ తిమ్మాపూర్, ఎల్ఎండీ కాలనీలో దరఖాస్తులు అందజేయాలి. ఎంపికైన వారికి నెలకు రూ.9,750 గౌరవ వేతనం చెల్లిస్తారు. ఎంపికలో కుకింగ్ డెమో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతోంది

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్**

**అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి:**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డికి వివరించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుంచి అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య,



ఆర్‌డీఓలతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వెల్లడిస్తూ.. నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 1,15,824 మంది ఓటర్లకు నోటీసుల జనరేషన్ చేసినట్లు, వీరిలో ఇప్పటివరకు 1,13,996 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు వివరించారు. నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను స్వీకరించి పరిశీలించి వెబ్ సైట్లు అప్లోడ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 32,553 మంది ఓటర్లకు హియరింగ్ నిర్వహించి, వారు సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించిన అనంతరం సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓలు) పూర్తిస్థాయి శిక్షణ అందించినట్లు తెలిపారు. ఓటర్లకు నోటీసుల జారీ నుంచి హియరింగ్, ధ్రువపత్రాల పరిశీలన, వివరాల అప్‌లోడ్ వరకు ప్రతి దశను నిబంధనల ప్రకారం నిర్వహించేలా బీఎల్ఓలకు అవగాహన కల్పించినట్లు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రక్రియకు సంబంధించిన అంశాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరిస్తూ,వారి సూచనలు, అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా,నిష్పక్షపాతంగా,నిబంధనలకు అనుగుణంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ప్రతి దరఖాస్తు, ధ్రువపత్రాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్‌లో భాగంగా నోటీసుల జారీ, ఓటర్ల నుంచి ధ్రువపత్రాల స్వీకరణ, పరిశీలన, అప్‌లోడ్ ప్రక్రియను అధికారులు అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించాలని ఆదేశించారు. నోటీసుదారులు సమర్పించే 11 రకాల సరైన ధ్రువపత్రాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో కంప్యూటర్ ఆపరేటర్లు నిర్వహించే ప్రక్రియను ఏఆర్ఓలు, ఆర్ఓలు క్షుణ్ణంగా పరిశీలించాలని, డేటా నమోదు లేదా ధ్రువపత్రాల అప్‌లోడ్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సీఈఓ సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ ఆర్ డి ఓ అర్చన, కొల్లాపూర్ ఆర్డీవో బన్ఆర్డీవో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్, పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే దంపతులు గార్లు ..

**జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థిని ప్రతిభ రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి .**

**జోగుళాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బెటర్ లైఫ్ మోడల్ స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి తన ప్రతిభను చాటింది. ఎస్.కె 8 స్కూల్ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ - 2026 హైదరాబాద్ వారు నిర్వహించిన ఓపెన్ జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ కాంపిటీషన్ అండర్ - 10 విభాగంలో తన్విక రెండవ స్థానంలో నిలిచింది. తన్విక ద్వితీయ స్థానంలో గెలుపొందడం జరిగింది. ఈరోజు గద్వాల జిల్లా ఎమ్మెల్యే స్వగృహం నందు గద్వాల ఎమ్మెల్యే దంపతులకు శ్రీమతి శ్రీ బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి గార్లు తన్విక విద్యార్థినికి హార్దిక శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్తులో కూడా తన్విక ఇలాంటి ప్రతిభ కనబరిచి ఇంటర్నేషనల్ లెవెల్ లో ప్రథమ బహుమతి సాధించాలని ఆకాంక్షించారు.



## నోటీసుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07:**

ఎస్ఐఆర్ లో భాగంగా నోటీసుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఎఈఆర్ఓ లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ లో భాగంగా నో మ్యాపింగ్, అనామోలీస్ జాబితాకు సంబంధించిన ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి



చేయాలని, నోటీసుల జారీ అనంతరం భారత ఎన్నికల సంఘం ద్వారా పేర్కొనబడిన డాక్యుమెంట్ల ద్వారా పరిశీలన చేసి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత ఈఆర్ఓలు కార్యాచరణ ప్రకారం హియరింగ్ ఏర్పాటుచేసి సరైన డాక్యుమెంట్లను మాత్రమే పోర్టల్ లో నమోదు చేసేలా కృషి చేయాలని, జిల్లా ఎన్నికల అధికారులు తమ లాగిన్ లో త్వరగా క్లియర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ సంబంధిత హెల్ప్ డెస్క్ లను జిల్లా స్థాయిలో, ఈఆర్ఓ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని, బూత్ స్థాయి అధికారులు నోటీసులు అందించిన వెంటనే సమర్పించవలసిన డాక్యుమెంట్లపై ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో దాదాపు 70 శాతం నోటీసులు అందించడం జరిగిందని, మిగిలిన నోటీసులు కూడా త్వరలోనే పూర్తిగా అందిస్తామని తెలిపారు. హియరింగ్ కార్యాచరణ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, ఓటర్లు సరైన డాక్యుమెంట్లు సమర్పించేలా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పెండింగ్ ఉన్న నో మ్యాపింగ్, అనామోలీస్ సంబంధిత ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం యాపల్ ప్రాంతానికి చెందిన గాజుల ఈశ్వరి తన భర్త చనిపోయారని, దినసరి కూలీగా పనిచేస్తూ తన పిల్లలను పోషించుకుంటున్నానని నిరుపేద అయిన తనకు రెండు పడకల గదుల ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం తెలంగాణ నగర్ కు చెందిన బి కస్తూరి తన ఇంటి ముందు ఉన్న విద్యుత్ స్తంభానికి ఏర్పాటు చేసిన





సపోర్టు వైరు ప్రమాదకరంగా ఉందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన గడ్డం ముకుందర్ రెడ్డి తనకు గల వ్యవసాయ భూమిని ఎల్లంపల్లి ప్రాజెక్టులో రికార్డు నుండి తొలగించారని, రైతుబంధు, రుణమాఫీ రాకపోవడంతో నష్టపోతున్నానని, రికార్డులు సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కల్లు సునీత తాను నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం తలమల గ్రామానికి చెందిన పూసం రత్తుబాయి తాను జిఎన్ఎం పూర్తి చేశానని, చందారం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తల సేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కాసర్ల శ్రీనివాస్, చుంచు శంకర్ వర్మ తమ దరఖాస్తులో ప్రతినెల 1 వేయి యూనిట్ల రక్తం సేకరించే విధంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి వార్షిక రక్తదాన క్యాలెండర్ రూపొందించడంతో పాటు ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు. మందమర్రి మండలం విద్యానగర్ కు చెందిన మాచర్ల చైతన్య తాను విద్యానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయాగా విధులు నిర్వహిస్తున్నానని, ఆర్డర్ కాపీ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలి

## రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07:**

జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి ఎఈఆర్ఓలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా మాట్లాడుతూ, ఎస్ఐఆర్-2026 లో భాగంగా జిల్లాలో 1 లక్షా 70 వేల మ్యాపింగ్ కాని, అనమోలీస్ ఓటర్ల సంబంధిత నోటీసులు జనరేట్ చేయడం జరిగిందని, జనరేట్ చేసిన 1 లక్షా 10 వేల నోటీసులు పంపిణీ చేసి, మిగిలిన 60 వేల నోటీసులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 3 ఈఆర్ఓలు, 18 ఎఈఆర్ఓలు, అదనంగా కేటాయించబడిన 18 ఎఈఆర్ఓలు ఎస్ఐఆర్ సంబంధిత క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ ప్రక్రియపై పని చేస్తున్నారని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు జారీ అయిన ప్రతి ఒక్కరు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించేలా వారికి



అవగాహన కల్పించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన 11 డాక్యుమెంట్లలో నుంచి మాత్రమే సంబంధిత ఓటర్లు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు నోటీసుల జారీ, సంబంధిత డాక్యుమెంట్ల సమర్పణ తదితర అంశాలపై మరొకసారి శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నో మ్యాపింగ్, అనమోలీస్, ఎఎస్డి జాబితాను సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్లకు అందించాలని, బూత్ స్థాయి అధికారులు నోటీసులు జారీ అయిన ఓటర్లు సమర్పించాల్సిన డాక్యుమెంట్లపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ కూడా ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో కలిసి ఎఈఆర్ఓలు, అదనపు ఎఈఆర్ఓ లతో ఎస్ఐఆర్- 2026 ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. బూత్ స్థాయి అధికారులకు, సూపర్వైజర్ లకు నియమ నిబంధనలపై శిక్షణ నిర్వహించాలని తెలిపారు. నో మ్యాపింగ్, అనమోలీస్, ఎఎస్డి జాబితాను సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని తెలిపారు. ఎస్ఐఆర్ కు ప్రతిరోజు కొంత సమయం ప్రత్యేకంగా కేటాయించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమ్యూనిటీ సర్టిఫికెట్ నిబంధనలను అనుసరించి త్వరితగతిన జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల సింగరేణి అతిథి గృహానికి చేరుకున్న విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం నస్పూర్ లో గల 250, 251, 252, 253 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955